# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 322, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -26 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad




## విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## 33 రోజులకు మరో మృత దేహం లభ్యం



హైదరాబాద్ : నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో మరొక మృతదేహం 33 రోజుల తర్వాత లభ్యమైంది. ఈ మృతదేహం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గా రెస్క్యూ బృందాలు గుర్తించారు. కన్వేయర్ బెల్ట్‌కు 50 మీటర్ల దూరంలో, టీబీఎం మిషన్ శకలాల కింద ఆయన మృతదేహం గుర్తించబడింది.

## వెనెజులా నుంచి ఆయిల్ కొనే దేశాలకు ట్రంప్ వార్నింగ్



25 శాతం పన్నులు విధిస్తామని తేల్చిచెప్పిన అమెరికా అధ్యక్షుడు

ప్రత్యక్షంగా, పరోక్షంగా.. ఎలా కొన్నా సరే టారిఫ్ లు తప్పవని వెల్లడి

భారత్, చైనాలపై పడనున్న ప్రభావం

# ప్రజలే ఫస్ట్... ఇదే మన విధానం

## జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

### రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2047 ఒక దిక్సూచిలాంటిది

- జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు రెండ్రోజుల సమావేశాలు
- తొలి రోజు సమావేశం
- చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్లకు కర్తవ్య బోధ
- కలెక్టర్ల పనితీరు ప్రజలపై శాశ్వత ప్రభావం చూపుతుందని వెల్లడి
- కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తామని స్పష్టీకరణ



రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ఆ నష్టాన్ని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరిగిన తొలిరోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రజల కోసం, మిగతా..2లో

## త్వరలోనే గవర్నర్ పోస్టులు..
## టీడీపీకి-2, జనసేనకు-1 ..?



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం త్వరలోనే గవర్నర్ పోస్టులను ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు రాష్ట్రాల గవర్నర్‌లను మార్చనున్నట్టు తెలుస్తోంది. వీటిలో కర్ణాటక, తమిళనా డు, ఏపీ, ఒడిశా, ఢిల్లీ పేర్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఆయా రాష్ట్రా ల్లో గవర్నర్ల పదవీ కాలం పూర్తి కావడం ఒక కారణమైతే.. కేంద్రంలోని కూటమి సర్కా రుకు భాగస్వామ్య పార్టీలుగా ఉన్న జేడీయూ (నితీష్‌కుమార్), టీడీపీ (చంద్రబాబు), జనసేనద (పవన్ కల్యాణ్)ల నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. దీంతో కొందరికి కాలం తీరకుండానే మిగతా..2లో

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు




- రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు జేపీసీ ఏర్పాటు
- ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి
- గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి
- వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు

# దారితప్పిన ప్రజా పంపిణీ వ్యవస్థ ..

## రేషన్ మాఫియాకు... అధికారుల సహకారం

### నాయకుల అండదండలతో అక్రమ రవాణ

### బియ్యం అక్రమ రవాణాలో ఎండీయు వాహనాలు




రేపల్లె , జనం రిపోర్టర్: ప్రజా పంపిణీ వ్యవస్థ దారి తప్పింది. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ప్రక్కదారి పడుతుంది. ముఖ్య నేతల అండదండలు, అధికారుల సహకారంతో రేషన్ మాఫియా చెలరేగుతోంది. అక్రమార్జనే ప్రధాన అజెండాగా మార్చుకున్న అధికార పార్టీ నేతల అనుచరులు రేషన్ బియ్యం వ్యాపారాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. పార్టీ పెద్దల అండదండలు ఉండటం రెవిన్యూ, విజిలెన్స్, పోలీస్ అధికారులకు మామూళ్లు అందటంతో రేషన్ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతుంది. గత వైసిపి పాలకులు చేసిన అక్రమ వ్యాపారాలను, కూటమి ప్రభుత్వ పెద్దలు వారసత్వంగా స్వీకరించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటివరకు వాళ్లు తిన్నారు, ఇప్పుడు మేము అన్న రీతిలో కూటమి నాయకులు అక్రమార్జనకు తెరతీశారు. ఉచిత పథకాలు, ప్రజాకర్షక వాగ్ధానాలతో అధికారం చేపట్టిన ప్రభుత్వం వాటిని అమలు చేసేందుకు ఖాజానాలను గుల్ల చేసుకుంటుంటే, అక్రమార్కులు మాత్రం బియ్యం వ్యాపారంతో కోట్లు పోగేసుకుంటున్నారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో 1,844 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వం 9260 వాహనాలు కొనుగోలు చేసింది. అయితే లోపభూయిష్టంగా రేషన్ బియ్యం డోర్ డెలివరీ జరుగుతుందని సాక్షాత్తు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఎండియు వాహనాలు రేషన్ బియ్యం అక్రమ తరలింపుకు





దోహదపడుతున్నాయని అన్నారు. ఎండియు వాహనాల వలన ఎటువంటి ఉపయోగం లేదని త్వరలో రద్దు చేస్తామంటూ ప్రకటనలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం గడుస్తున్న ఇంతవరకు వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రేషన్ బియ్యం పంపిణీ కోసం ఏడాదికి రూ.11 వేల కోట్ల ఖర్చు చేస్తుండగా వాటిలో 80 శాతం బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయి. ప్రభుత్వాలు కిలో రేషన్ బియ్యానికి రూ.43 చొప్పున ఖర్చుచేస్తున్నాయి. ఏటా రూ.8,833 కోట్ల బియ్యం ప్రజా ప్రతినిధుల అండదండలతో రేషన్ మాఫియా అక్రమ తరలింపులు జరుపుతుంది.


### నియోజకవర్గంలో ....

రేషన్ బియ్యంను ఎక్కువ మంది ప్రజలు వాడటం లేదు. సంక్షేమ పథకాలకు రైస్ కార్డు అడగడంతో ఉచిత పథకాలకు ఉపయోగించుకోవచ్చనే ఆలోచనతో చాలా మంది ప్రభుత్వం ఇస్తున్న తెల్ల రేషన్ కార్డులు పొందారు. బాపట్ల జిల్లా, రేపల్లె మండలంలో 63 రేషన్ షాపులు ఉండగా వాటికి నెలకు సుమారు 400 టన్నుల రైస్ పంపిణీ జరుగుతుంది, పట్టణంలో 17 షాపులు ఉన్నాయి. నగరం మండలానికి 220 టన్నుల బియ్యం, నిజాంపట్నం మండలానికి 258 టన్నులు, చెరుకుపల్లి మండలానికి 250 టన్నులు నియోజకవర్గానికి ప్రతి నెల సుమారు 1400 టన్నుల రేషన్ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్నారు.

### అక్రమార్జనకు దారి చూపించిన గత పాలకులు..

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎండియు వాహనాలు ఉపయోగ పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం అట్టహాసంగా ప్రవేశపెట్టిన ఇంటింటికి రైస్ పంపిణీలో భాగంగా ఎండియు వాహనాలను తీసుకువచ్చారు. అయితే టిడిపి పాలకులు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎండియు వాహనాలను రద్దుచేసి బియ్యం పంపిణీ డీలర్లకి అప్పగిస్తామని చెప్పారు. అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్న ఇంత వరకు ఎండియు వాహనాలను రద్దు చేయలేదు.. దీంతో గత పాలకులు చూపించిన అక్రమార్జనకు ప్రస్తుత పాలకులు అలవాటు పడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పంపిణీ అవుతున్న 1400 టన్నుల రేషన్ బియ్యంలో సగానికి సగం మంది ఎండియు ఆపరేటర్లకు అమ్ముతున్నారు. ఇలా వచ్చిన సుమారు 700 టన్నుల రేషన్ బియ్యంను వివిధ మండలాలలో ఉన్న ముఖ్య నేత అనుచరులు కిలో 5 రూపాయల లాభం చూసుకుని బియ్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ లెక్కన 700 టన్నులకు ఐదు రూపాయలు లాభం తో రూ.35 లక్షల రూపాయల ఆదాయం ప్రతినెల వస్తుంది. ఇందులో ముఖ్య నేత ప్రధాన అనుచరులకు 10 లక్షలు చెల్లింపు, వివిధ శాఖల అధికారులకు, రవాణా సంబంధమైన ఇతర ఖర్చులు , చెల్లింపులు అన్ని పోను రేషన్ బియ్యం వ్యాపారులకు నెలకు సుమారు రూ. 15 లక్షల రూపాయల వరకు మిగులుతుందని టీడీపి వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టి సారించి అక్రమ రేషన్ మాఫియాను అరికట్టకపోతే భవిష్యత్తులో పార్టీకి తీరని నష్టం జరుగుతుందని పార్టీ కార్యకర్తలు, ప్రజలు హెచ్చరిస్తున్నారు.






## రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇలా......

ఇంటింటికి ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యం అందించటం రేషన్ మాఫియాకు వరంలా మారింది. గతంలో డీలర్ వద్దకు వెళ్ళి తెచ్చుకునే వారు. అప్పుడు డీలర్ మాత్రమే మిగిలిన బియ్యంను అమ్ముకునే వాడు. సివిల్ సప్లయి శాఖ అధికారులు నిరంతరం తనికీలు చేసేవారు. అయినా ఎంతో కొంత రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగేది. ఎండియు వాహనాలు పెట్టిన తరువాత రేషన్ బియ్యం అక్రమ రవాణాకు గేట్లు ఎత్తివేసినట్లు సాఫీగా సాగుతుంది. రేపల్లె టౌన్ లో ఒక్కొక్క రేషన్ షాపు క్రింద సుమారు 600 మంది కార్డ్ దారులు ఉన్నారు. మూడు షాపులకు కలిపి ఒక ఎండియు వాహనాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలో 6 వాహనాలు, రూరల్ లో 9 వాహనాలు ప్రజలకు బియ్యం అందజేస్తున్నాయి. రేషన్ బియ్యం తినని వారు ఎండియు వాహనం ఆపరేటర్ల వద్ద కిలోకి రూ.10 తీసుకుని వేలి ముద్రలు వేస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యంను, ఎండియు వాహన సిబ్బంది కిలో రూ. 12 కు విక్రయిస్తున్నారు. డీలర్లు కిలో రూ. 16 చేసి బియ్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారు. సదరు వ్యాపారులు వాటిని నియోజకవర్గంలోని పలు రైస్ మిల్లుకు సరఫరా చేస్తున్నారు. రైస్ మిల్లులకు కిలో రూ 22 కు విక్రయిస్తున్నారు. సదరు మిల్లర్లు రైతు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు రికార్డులలో నమోదు చేసి ఈ బియ్యాన్ని మరలా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి కిలో రూ.38 విక్రయిస్తున్నారు. కొంతమంది మిల్లర్లు ఈ బియ్యంను పాలీష్ పట్టి బిపిటి లలో కలిపి వివిధ బ్రాండుల పేరుతో కిలో రూ. 60 కు మార్కెట్ లకు తరలిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలింపు పై దాడులు చెయ్యావలసిన రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తూ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి.

## 33 రోజులకు మరో మృత దేహం లభ్యం

మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరి 22న జరిగిన ఈ ఘోర ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకుపోయారు. ఇప్పటి వరకు రెండు మృతదేహాలు మాత్రమే వెలికితీయగా, మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. రెస్క్యూ బృందాలు మినీ హిటాచితో మట్టి తవ్వుతున్న సమయంలో మనోజ్ కుమార్ మృతదేహం బయటపడింది. ఇంతకాలం శకలాల కింద ఉండటంతో, ఆ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వ్యాపించింది. అందువల్ల మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి మూడు షిఫ్టులుగా నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అనేక విభాగాల రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పని చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు కుటుంబ సభ్యులు తమవారు బతికే ఉన్నారనే ఆశలు వదులుకుని, కనీసం మృతదేహాలు తమకు అప్పగించాలని కోరుతున్నారు. రెస్క్యూ బృందాలు టన్నెల్ లోపల భారీగా పేరుకున్న మట్టిని తొలగించి మిగిలిన మృతదేహాలను వెలికితీసేందుకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

## వెనెజులా నుంచి ఆయిల్ కొనే దేశాలకు ట్రంప్ వార్నింగ్

న్యూఢిల్లీ : వెనెజులా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. ఆ దేశం నుంచి చమురు కానీ, గ్యాస్ కానీ కొనుగోలు చేసే దేశాలపై తాము 25 శాతం పన్నులు విధిస్తామని స్పష్టం చేశారు. వెనెజులా నుంచి చివరిసారిగా జరిపిన కొనుగోలు నుంచి ఏడాది వరకు ఈ ఆంక్షలు అమలవుతాయని తెలిపారు. ట్రంప్ తాజా నిర్ణయంతో భారత్ తో పాటు చైనాపైనా ప్రభావం పడనుంది. వెనెజులా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోంది. 2024 జనవరిలో ఆ దేశం ఎగుమతి చేసిన చమురు ఉత్పత్తుల్లో మెజారిటీ వాటా భారతదేశానిదే. రోజుకు దాదాపు 2.5 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వెనెజులా నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. గతేడాది విదేశాల నుంచి కొనుగోలు చేసిన మొత్తం ముడి చమురులో 1.5 శాతం వెనెజులా నుంచే దిగుమతి చేసుకుంది. అలాగే చైనాకు కూడా రోజుకు 5 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వెనెజులా ఎగుమతి చేస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ టారిఫ్ ల ప్రభావం భారత్, చైనాలపై పడనుంది.

ఎందుకీ నిర్ణయం..

ట్రంప్ ఇటీవల అక్రమంగా అమెరికాలో ఉంటున్నవారిని యుద్ధ విమానాలలో వారి వారి స్వదేశాలకు పంపిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా వెనెజులా పౌరులు 200 ల మందిని ప్రత్యేక విమానాల్లో ట్రంప్ వాపస్ పంపించారు. దీనిపై మండిపడ్డ వెనెజులా.. ఇకపై అమెరికా విమానాలను తమ దేశంలోకి అనుమతించబోమని స్పష్టం చేసింది. అదేసమయంలో అమెరికాకు చమురు ఎగుమతులపైనా ఆంక్షలు విధించింది. వెనెజులా నిర్ణయంపై మండిపడ్డ ట్రంప్.. తాజాగా ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేయొద్దని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. అలా కొనుగోలు చేస్తే ఆయా దేశాలు అమెరికాకు చేసే ఎగుమతులపై 25 శాతం పన్నులు విధిస్తామని ట్రంప్ స్పష్టం చేశారు.

## త్వరలోనే గవర్నర్ పోస్టులు.. టీడీపీకి-2, జనసేనకు-1 ..?

మొదటి పేజి తరువాయి

పక్కన పెట్టాలని కేంద్రం నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కథ నాలు వస్తున్నాయి. దీనిని బట్టి.. ఉత్తరాది రాష్ట్రాలైన ఢిల్లీకి ఏపీకి చెందిన నాయకులకు అవకాశం ఉంది. అదేవిధంగా ఒడిశాకు కూడా.. ఒక అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఇక, తమిళనాడుకు చెందిన మాజీ గవర్నర్ తమిళిసైని తిరిగి.. తెలంగాణకు కేటాయించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని జాతీయ మీడియా పేర్కొంది. గత ఏడాది జరిగిన ఎన్నికలకు ముందు ఆమెను తప్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమెకు ఎంపీటికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఓటమి తర్వాత.. ఇప్పుడు మరోసారి గవ ర్నర్ పదవిని ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. మొత్తంగా ఐదు స్థానాలను భర్తీ చేయాలని నిర్ణయించుకున్న దరిమిలా..(మరో రెండు అదనంగానే ఖాళీ చేస్తారని సమాచారం).. కూటమి పార్టీలకు ఖచ్చితంగా గవర్నర్ గిరీ దక్కడం ఖాయమని సమాచారం. దీనిలో టీడీపీకి ఒకటి లేదా.. రెండు సీట్లు, జనసేనకు ఒక సీటు దక్కుతుందని అంటున్నారు. టీడీపీ జాబితాకు వచ్చే సరికి.. యనమల రామకృష్ణుడు ఈ జాబితాలో ముందున్నారు. అయితే.. పార్టీలో ఆయనకు కొంత వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో విజయనగరం జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజు పేరు పరిశీలనలో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సీట్లు దక్కితే.. అప్పుడు ఇద్దరికీ అవకాశం ఉంటుందని.. ఒకటే కనుక దక్కితే.. పూసపాటికి ఖాయమన్న చర్చ నడుస్తోంది. ఇక, జనసేనకు ఒక గవర్నర్ పదవి ఖాయమని గట్టిగా వినిపిస్తున్నమాట. బీజేపీ వాయిస్‌ను వినిపిస్తున్న పవన్‌ను మరింత ప్రోత్సహించే క్రమంలో కీలకమైన గవర్నర్ పదవిని అప్పగించడం ద్వారా.. కేంద్రం అడుగులు వేయాలని భావిస్తోంది. ఈక్రమంలో తమిళనాడుకు.. జనసేన నాయకుడిని నియమించే అవకాశం ఉందని సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.


## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ :జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది. 39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఈరోజు ఆమోదం తెలిపింది.

## వైఎస్ అవినాష్ రెడ్డికి బిగ్ షాక్-సుప్రీంలో ఏపీ సర్కార్ అఫిడవిట్..!

అమరావతి : ఏపీలో కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఇవాళ గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గతంలో తన బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ నిందితుడిగా చేర్చిన అవినాష్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు. అయితే ఈ కేసులో ఆయన పాత్రను నిర్ధారించేలా ఏపీ ప్రభుత్వం ఇవాళ సుప్రీంకోర్టులో కీలక అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తుందన్నది ఉత్కంఠ రేపుతోంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య తర్వాత సీబీఐ దర్యాప్తు మొదలుపెట్టింది. అయితే సీబీఐ ఈ కేసులో వివేకా పీఏ కృష్ణారెడ్డి పాత్రపై అనుమానాలు వ్యక్తం చేయగా.. ఆయన మాత్రం సీబీఐ ఎస్పీ రామ్ సింగ్, వివేకా కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా గతంలో పులివెందుల పోలీసులు వీరిపై కేసు నమోదు చేశారు. తాజాగా దీనిపై మరోసారి విచారణ జరిపిన పోలీసుల్ను.. కృష్ణారెడ్డి తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తేల్చారు. అయితే వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకే వివేకా పీఏ కృష్ణారెడ్డి ఇలా పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వివేకా కుమార్తె, అల్లుడిని ఈ హత్య కేసులో ఇరికించే లక్ష్యంతోనే వైఎస్ అవినాష్ రెడ్డి కృష్ణారెడ్డి సాయంతో ఈ ఫిర్యాదు చేయించి కేసు నమోదు చేయించారని పులివెందుల కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు ఇదే విషయాన్ని పేర్కొంటూ సుప్రీంకోర్టులో అదనపు అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో వైఎస్ అవినాష్ రెడ్డికి ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది.

## తల్లికి వందనం పథకంపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన.. వాళ్లకు స్కీం పక్కా..





అమరావతి : : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొ క్కొటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో తల్లికి వందనం పథకంను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది.

అయితే, తాజాగా ఈ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కలెక్టర్లు భవిష్యత్తును ఊహించుకొని పనిచేయాలని అన్నారు. కలెక్టర్ గా ఉన్న సమయంలో చేసే పనులవల్ల ఇమేజ్ శాశ్వతంగా ఉంటాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఈ క్రమంలో తల్లికి వందనం పథకంపై కీలక ప్రకటన చేశారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చంద్రబాబు చెప్పారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు చొప్పున అందజేస్తామని మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని, పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని చంద్ర బాబు చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాలుగు వందలతో ప్రారంభించిన పింఛన్‌ను నాలుగు వేలకు చేశామని, దేశంలో ఎక్కడ లేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 204 అన్నా క్యాంటిన్లు ఏర్పాటు చేశామని, దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఒక సిలిండర్ ఉచితంగా ఇచ్చామని, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని, చెత్త పన్ను రద్దు చేశామని, బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్ ఇచ్చామని, చేనేతలకు జీఎస్టీ రద్దు చేశామని చంద్రబాబు చెప్పారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారని, అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్?ను చేపట్టాలన్నారు. నేషన్ హైవేస్ కు 55 వేల కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని, 75 వేల కోట్ల రూపాయలతో రైల్వే ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నాయని, ఇవి సెంట్రల్ గవర్నమెంట్ పనులు మాకు సంబంధం లేదని కలెక్టర్లు అనుకోకూడదని చంద్రబాబు సూచించారు.

## ప్రజలే ఫస్ట్... ఇదే మన విధానం జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి



జిల్లాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల పనితీరు ప్రజలపై శాశ్వతమైన ప్రభావం చూపుతుందని, వారి పనితీరును నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు గౌరవంగా అందించాలని, ప్రతి అధికారి 'ప్రజలే ఫస్ట్' అనే విధానంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న 22 రకాల సేవలకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నామని, ఈ ప్రభుత్వం తమ కోసమే పనిచేస్తోందనే నమ్మకం ప్రజల్లో కలిగించాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2047 ఒక దిక్సూచిలాంటిదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాలని, జిల్లాలో కలెక్టర్ విజన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, వాటిని రెండేళ్లలో పూర్తి చేయాలని, పర్యావరణ అనుమతుల కోసం కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆమోదం పొందేలా పాలన ఉండాలని, గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం కారణంగా ప్రజల్లో అసహనం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ రావడానికి ఇదే కారణమని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం ఉండాలని, అప్పులతో చేస్తే అవి స్థిరంగా ఉండవని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసిందని, వాటిని తీర్చడానికి వడ్డీలు కట్టాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని, మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలని ముఖ్యమంత్రి అన్నారు.

రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళుతున్నామని, పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలని నిర్దేశించారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తామని, శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దని, గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారు.

## జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడుతున్నారు : గోరంట్ల బుచ్చయ్య చౌదరి

అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర స్థాయిలో విమర్శలు గు ప్పి ంచారు. జగన్ అపర గోబెల్స్‌లామాట్లాడుతున్నారని, మరో మూడేళ్లలో అధికారంలోకి వస్తానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే, ఆయన వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకేనని జోస్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. జగన్ మళ్లీ జైలు జీవితం గడపవలసి వస్తుందని స్పష్టం చేశారు. జగన్ పాలనలో పంటలకు బీమా చెల్లించకపోవడంతో రైతులు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో కనీసం రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మే నెలలో తల్లికి వందనం, జూన్‌లో అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న పుష్కరాలకు రాజమండ్రి, దాని పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇక, రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగనుందని, ఈ విషయమై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ కార్యాలయానికి అధికారులు వెంటనే స్థలం కేటాయించారని, టీడీపీ కార్యాలయానికి స్థలం అడుగుతున్నా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపైనా గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ అంశంపై కేంద్రంతో అంతర్గతంగా చర్చిస్తున్నారని తెలిపారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నందున ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించకూడదని ఆయన పేర్కొన్నారు. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో బాధ్యతగా వ్యవహరించాయని, ఇప్పుడు జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు.. లోక్‌సభలో నిర్మలా సీతారామన్ ప్రకటన

దిల్లీ: వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన ఆర్థిక బిల్లు 2025పై చర్చలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశారు. ఆలయాలు, ప్రార్థనా



మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు.

డిజిటల్ పన్ను రద్దు..

ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది.

దయచేసి లైన్‌లో ఉండండి.. 15 బిలియన్ గంటలట!

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. 2016 జూన్ 1 నుంచి ఆన్‌లైన్ ప్రకటన సేవలపై 6శాతం ఈక్వలైజేషన్ లెవీ విధిస్తున్నారు. ఇప్పుడా పన్నును రద్దు చేస్తున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు.

ఆదాయపు పన్ను బిల్లు వర్షాకాల సమావేశాల్లోనే..

ఇక, బడ్జెట్ తొలి విడత సమావేశాల్లో తీసుకొచ్చిన నూతన ఆదాయపు పన్ను బిల్లును తదుపరి పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చర్చకు తీసుకొస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 13న ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అనంతరం దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపించారు. ఈ కమిటీ దీనిపై అధ్యయనం చేసి వచ్చే పార్లమెంట్ సమావేశాల తొలి రోజు నాటికి నివేదికను సమర్పించాల్సి ఉంది. అందువల్ల దీనిపై వర్షాకాల సమావేశాల్లో చర్చ చేపడుతామని ఆర్థిక మంత్రి తెలిపారు. ఇక, తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలమ్మ వివరించారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## తెలంగాణ రైలుకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్ తెలిపింది. రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా హామీ ఇస్తుందని కేంద్రం బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. అయితే తెలంగాణకు ఎరువుల గురించి వివరాలు తెలిపారు. రానున్న రోజులలో తెలంగాణ రైతులకు ఎరువు కొరత ఉండదని స్పష్టం చేశారు. 2024-25 రబీ సీజన్‌లో దేశవ్యాప్తంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకుంటుంటుందని అన్నారు. 2024-25 రబీ సీజన్ కోసం తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మార్చి 24, 2025 నాటికి సరఫరా చేయబడిన ఎరువుల వివరాలు మంత్రి వెల్లడించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీల కోసం రూ.12 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా రైతులకు ఎరువులు చాలా తక్కువ ధరలకు అందుబాటులో తీసుకువచ్చింది. గతంలో ఎరువులు పొందడానికి రైతులు పొడవైన క్యూలలో వేచి ఉండాల్సి వచ్చింది. అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల కారణంగా రైతులు ఇకపై అలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు. అలాగే వారు సబ్సిడీ ధరలకు అవసరమైన మొత్తంలో ఎరువులను పొందగలుగుతున్నారు.ఈ చర్యలలో వేప పూతతో కూడిన యూరియా సరఫరా, అనేక మూసివేసిన ఎరువుల ప్లాంట్ల పునరుద్ధరణ, కొత్త ప్లాంట్ల స్థాపన, ఆధునిక యంత్రా లతో ఉన్న ప్లాంట్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, జాతీయ ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థను సృష్టించడం, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థ ద్వారా ఎరువుల బ్లాక్-మార్కెటింగ్‌ను నిరోధించడం ఉన్నాయి. అలాంటి ఒక చొరవ %=ఖీజూ% (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) స్థాపన, దీనిని రూ.6,338 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. 2024-25 రబీ సీజన్ కోసం, అన్ని రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసింది కేంద్రం. అలాగే వాటి అవసరాలను తీర్చడానికి వివిధ రాష్ట్రాలలో ఇప్పటికీ నిల్వలు అందుబాటులో ఉన్నాయి.ప్రతి పంట సీజన్ ముందు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి రాష్ట్రంలోని రైతులకు తగినంత ఎరువులు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని, ప్రతి రాష్ట్రంలో వారి నెలవారీ అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన డేటా ఆధారంగా.. కేంద్ర ఎరు వుల శాఖ రాష్ట్రాలకు నెలవారీగా తగినంత ఎరువులు సరఫరా చేసింది.అలాగే వాటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుంది. సబ్సిడీలతో అందించబడిన ప్రధాన ఎరువుల మొత్తం సరఫరాను "ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మానిటరింగ్ సిస్టమ్ " అని పిలిచే ఆన్‌లైన్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా కఠి నియంత్రిస్తుంది. దీని ద్వారా ఎలాంటి సమ స్యలు తలెత్తకుండానంగా నిరోధించవచ్చు. అదనంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఎరువుల మంత్రిత్వ శాఖతో కలిసి తక్షణ చర్య తీసు కోవడానికి, అలాగే అవసరమైన ఎరువుల సకాలంలో సరఫరాను నిర్ధారించడానికి ప్రతి రాష్ట్రం నుండి వ్యవసాయ అధికారులతో ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌లను సైతం నిర్వ హిస్తోంది కేంద్రం. రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసిన తర్వాత, రైతుల అవసరాల ఆధారంగా జిల్లా, మండల స్థాయిలో వాటిని పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.ద

### చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నక్సలైట్ కేడర్‌ను చుట్టుముట్టిన 500 మంది జవాన్లు

హైదరాబాద్ : : ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ- బీజాపూర్- నారాయణపూర్ జిల్లా సరిహద్దులో సైనికులు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు ముగ్గురు నక్సలైట్లు మృతి చెందినట్లు సమాచారం. పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నట్లు సమాచారం అందిన తర్వాత బలగాలు ఆ ప్రాంత ంలోకి ప్రవేశించాయి. ఉదయం నుంచి కాల్పులు కొనసాగుతున్నాయి. దంతెవాడ-బీజాపూర్ సరిహద్దులో పెద్ద సంఖ్యలో నక్సలైట్ల ఉనికి ఉన్నట్లు సమాచారం. దీని తరువాత, దాదాపు 500 మంది సైనికులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించారు. మంగళవారం ఉదయం ఆయన నక్సలైట్లను ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు, ఎన్‌కౌంటర్‌లో 5 మంది నక్సలైట్లు మరణించినట్లు సమాచారం, అందులో 3 మృతదేహాలు మరియు INSAS, 303, 315 బోర్ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో అన్వేషణ జరుగుతోంది.

గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని ఆంద్రి ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది నక్సలైట్లు మృతి చెందారు. భద్రతా దళాల నిరంతర విజయవంతమైన ఆపరేషన్ల తర్వాత, నక్సలైట్లలో భయం వ్యాపించింది. దీనికి సంబంధించి ఆదివారం నాడు 22 మంది నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన 22 మంది నక్సలైట్లలో 6 మంది తలలపై రూ.11 లక్షల రివార్డు ఉంది. ఈ నక్సలైట్లలో AOB డివిజన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అతను CRPF DIG దేవేంద్ర సింగ్ నేగి మరియు ASP డాక్టర్ ఉలాండన్ యార్క్ ముందు లొంగిపోయాడు. బీజాపూర్‌లో ఇప్పటివరకు 107 మంది నక్సలైట్లు లొంగిపోయారు. గురువారం నాడు బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాలు 30 మంది నక్సలైట్లను హతమార్చడం గమనార్హం. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఒక పెద్ద ఎన్‌కౌంటర్‌లో, భద్రతా దళాలు నక్సలైట్లకు భారీ నష్టం కలిగించాయి. ఇక్కడ సైనికులు 26 మంది నక్సలైట్లను హతమార్చారు. అదే సమయంలో, బస్తర్ డివిజన్‌లోని కాంకేర్ జిల్లాలో 4 మంది నక్సలైట్లు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. అందిన సమాచారం ప్రకారం, బీజాపూర్ గంగలూర్ ప్రాంతంలోని ఆంద్రి అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారనే సమాచారం మేరకు, సైనికులు వారిని చుట్టుముట్టడానికి పెద్ద ఆపరేషన్ ప్రారంభించారు. మరణించిన నక్సలైట్లందరి మృతదేహాలను సైనికులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం సైనికులు అక్కడి నుండి తిరిగి రాలేకపోతున్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుండి AK, SLR, INSAS,, 303, 315 బోర్, 12 బోర్, భార్మార్ మొదలైన ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

## ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?



హైదరాబాద్ : తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఏప్రిల్ 3న వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది. ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుందని తెలుస్తోంది. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెజగోడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి... బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం ఉంది. ఒకవేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ గురించి కొంతకాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ.. కొత్తగా నలుగురికి ఛాన్స్.. రేసులో వీరు..!

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఢిల్లీ లో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరైన ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణ పై చర్చలు జరిగాయి. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎవరికి కట్టబెట్టాలనే దానిపైనా అధిష్ఠానం ఓ అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

కొత్త కేబినెట్‌లో వీరికి ఛాన్స్..

కొత్త మంత్రివర్గంలో రెండు బీసీ, ఒక రెడ్డి, ఒక ముస్లిం, ఒక ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ కోటా లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తుండగా, ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పేరు ప్రముఖంగా ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. మైనారిటీ కోటా లో ఎమ్మెల్సీ మీర్ అమీర్ అలీఖాన్‌కు అవకాశం ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు కూడా చర్చలో ఉంది.

### ఇద్దరు ఔట్..

అయితే, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఊహాగానాలు సాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ , జూపల్లి కృష్ణారావును తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. వరుస వివాదాల్లో చిక్కుకున్న కొండా సురేఖ పదవి కోల్పోతారనే చర్చ పార్టీ వర్గాల్లోనూ జరుగుతోంది. కొత్త మంత్రివర్గ జాబితా మరో రెండు రోజుల్లో బయటపడే అవకాశం ఉంది. ఈ విస్తరణతో రేవంత్ రెడ్డి టీమ్‌లో కొత్త ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశిస్తున్నాయి.

# ధైర్యంగా ఉండండి ....
# అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుంది



## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .

ఎల్లనూరు ( జనం రిపోర్టర్ ) : అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ యల్లనూరు మండలం నీర్జాంపల్లి, దంతలపల్లీ మరియు ఇతర గ్రామంలో ఈదురుగాలులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంట పొలాలును లిబీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ,తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , పరిశీలించారు. అలాగే గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న మరియు అరటి పంటలను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు కు నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. హెక్టారుకు రూ.35,000 మేర సబ్సిడీ అందజేయడంతో పాటు సమీకృత ఉద్యానవన పంటల ప్రోత్సాహం కింద మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయని తెలిపారు.పంట నష్టం జరిగి 24 గంటల్లోపే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందిస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , తెలిపారు. పంట నష్టం గురించి అంచనాలు వేయాలని టేలికాన్ఫరెన్సు ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు , అధికారులు ను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , కూడా నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన ప్రతీ రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, జి సి బాబు, సుబ్బరాయుడు, బండమీద పల్లి కాయల రమణ యాదవ్, ఆదినారాయణ, కిరణ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు ! ఎస్సై సాగర్




నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న తోపుడుబండ్లని, రోడ్ల కి ఇరువైపులా ఉన్న షాపుల ముందర అడ్డదిడ్డంగా పెట్టిన వస్తువులను ఎస్సై సాగర్ మరియు తమ పోలీసు బృందంతో తొలగించారు. అలాగే షాపుల ముందర అస్తవ్యస్తంగా వున్న ద్విచక్ర వాహనాలను తొలగింపచేసి ఇంకొకసారి షాపుల ముందర వస్తువులను కానీ వాహనాలను కానీ అడ్డదిడ్డంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులను, తోపుడబండ్ల వారిని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై సాగర్, జమీందారు జాఫర్, పోలీసులు అనీల్, నారాయణస్వామి, రేరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్ పై అగ్రవర్ణాల పెత్తనం..-
## సర్పంచ్ తీర్మానం లేకుండానే ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం
### జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన మంత్రి సుదర్శన్..
### స్పందించకుంటే న్యాయస్థానం తలుపు తడతాం



బుక్కరాయసముద్రం అనంతపురం ( జనం రిపోర్టర్ ) : గ్రామ పంచాయతీ హక్కులను కాలరాసి సర్పంచ్ తీర్మానం లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్ ని నియమించి ప్రభుత్వ ధనాన్ని నిలువు దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంత్రి సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రి సుదర్శన్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ని కలిసి నార్పల మేజర్ పంచాయతీ దళిత సర్పంచ్ కు జరుగుతున్న అన్యాయంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడి నార్పల మేజర్ పంచాయతీ నందు ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దళిత యువకుడు మన్నీల శివకృష్ణని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్దాక్షణంగా తొలగించారన్నారు. పంచాయతీ పాలక వర్గ తీర్మానం లేకుండా దళిత మహిళా సర్పంచ్ ని అగౌరవపరుస్తూ కొందరు అధికారులు నియంతలా వ్యవహరించి అక్రమంగా ఇదే స్థానంలో అగ్రవర్ణాల వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించారని మండిపడ్డారు. ప్రస్తుత ఫీల్డ్ అసిస్టెంట్ తో కొందరు అధికారులు కుమ్మక్కై సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి సర్పంచ్ అధికారులను దుర్వినియోగం చేస్తూ నియంతలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నూతన ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా దుర్వినియోగమైన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేసి దోపిడీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై పలు మార్లు స్థానిక ఏపీఓ, ఎంపిడిఓ, పీడీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని. స్పందించని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో న్యాయస్థానం తలుపులు తట్టి న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# హక్కులు అడిగితే అక్రమ అరెస్టులా
# సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్,




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిన్న హైదరాబాద్ లో ఆశ కార్మికులు శాంతిహితముగా నిరసన తెలుపుతుంటే, అక్రమంగా అరెస్టులు, లాఠీ ఛార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం అమరచింత మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ ఆశ జిల్లా నాయకురాలు సంధ్య, వ్య. కా, సా, జిల్లా ఉపాధ్యక్షులు %ా% అజయ్ లు మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను సిఐటియు నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. నిన్న హైదరాబాద్ కోటి దగ్గర ఆశ వర్కర్స్ నిరసన తెలుపుతుంటే అరెస్టుల పర్వం మొదలుపెట్టిన పోలీసులు మహిళలని చూడకుండా అర్ధరాత్రి వేళ కూడా ఇంటి తలుపులు తట్టి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే భిన్నంగా ఉందని, ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించమని అడుగుతే అక్రమంగా అరెస్టు చేస్తారా అని ఆయన మండిపడ్డారు ప్రజాపాలనంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశా వర్కర్లటెంట్ల దగ్గరికి వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తాం. పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని మొదటి సంతకం ఆశా వర్కర్ల ఫైల్ మీదనేపెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేయడం జరిగింది. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక రకాల హామీలు అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మాత్రం అక్రమ నిర్బంధాల పేరుతో కార్మికులను నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వము యొక్క వైఫల్యానికి నిదర్శనమని సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ప్రజా పలనా ఏ విధంగా చేస్తుందని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధాలపై కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు బుచ్చన్న, నర్సింహా, సుజ్ఞానం, ఆశ వర్కర్స్ సుజాత, జయరాణి, సుధా, ఐలిన, మేరీ, రషీదా, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్
# తోటల పెంపకం పై రైతులు దృష్టి సారించాలి

### ఎక్కువకాలం ఒకే పంట సాగుతో భూమిలోని పోషకాలు తగ్గిపోతాయి
### ఆయిల్ ఫామ్ సాగు వల్ల నీరు ఆదా దిగుబడి లాభాలు ఎక్కువ
### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అమరచింత మండలం లోని నాగల్ కడుముల్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో ఆయిల్ పామ్ పంట సాగు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులతో మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే పంట వేసే పద్ధతికి స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, మన వద్ద కూడా ఆయిల్ పామ్ అద్భుతంగా పండుతుందని పేర్కొన్నారు. రాబోయే నాలుగైదు నెలల్లో ఇక్కడే ప్రియునిక్ వారి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులకి మెయింటెనెన్స్ చార్జీలు, డ్రిప్ వంటివి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. పంట సాగు అయిన తర్వాత పామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీ వారే కొనుగోలు చేస్తారని ఎలాంటి ఇబ్బందులు చెందాల్సిన అవసరం లేదని, ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. వరి, ఇతర పంటలలో మాదిరిగా ఈ ఆయిల్ పామ్ సాగులో చీడపీడల బాధలు ఉండవని, మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్నట్లయితే, ఇతర ఏరియాల్లో సాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరఫున తీసుకువెళ్తామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా గత నాలుగేళ్ల కింద ఆయిల్ ఫామ్ వేసి ప్రస్తుతం లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అనే రైతులు తమ అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంట వేసి లాభాలను గడిస్తున్నట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి నరసింహులు గౌడ్ నాయకులు రాజారెడ్డి కేవీ వెంకటేష్ శివ కౌసర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్లపై దృష్టి సారించండి

అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్ల సహా ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై దృష్టి సారించాలని, అదేవిధంగా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బిల్ కలెక్టర్ ల తో పాటు మున్సిపాలిటీలో సిబ్బందిని అందరినీ పన్ను వసుల కోసం కేటాయించి వేగంగా వసూళ్లు చేయాలన్నారు.నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, రెండు మున్సిపాలిటీల యొక్క ఆదాయము, ఖర్చులపై కలెక్టర్ సమీక్షించారు.




## ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై దృష్టి సారించాలి

ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే రూ.1000 కట్టి దరఖాస్తు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ ఫీజు పేమెంట్ చేసి రెగ్యులరైజ్ చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోకపోతే అనధికారిక లేఔట్ లపై చర్యలు తప్పవని యజమానులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరులో ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం సందర్శన

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ సమీపంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రైతు ఏ విధంగా ఆయిల్ పామ్ సాగు ఏ విధంగా చేస్తున్నారు, సాగులో ఆయన పాటిస్తున్న పద్ధతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట ఎప్పుడు చేతికి వచ్చే అవకాశం ఉందని ప్రశ్నించగా, తాను పంట వేసి దాదాపు 3 ఏళ్ళు కావస్తోందని మరో ఆరు నెలల్లో పంట కోతకి వచ్చే అవకాశం ఉందని సదరు రైతు బదులిచ్చారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నార్పలలోని ప్రధాన రహదారులలో ఉన్న తోపుడుబండ్లను తొలగించిన డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ కౌలుట్లయ్య



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని నార్పలలో జనాభా అధిక సంఖ్యలో ఉండటమేకాకుండా వాహనాల సంఖ్య అధికంగా ఉండటం, దీనికి తోడు ప్రధాన రహదారులకిరువైపుల తోపుడుబండ్లు అడ్డదిడ్డంగా పెట్టడం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రతరంగా ఉన్నది. ట్రాఫిక్ సమస్య పైన పలుసార్లు పిర్యాదులు రావడంతో స్పందించిన జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ కౌలుట్లయ్య మంగళవారం రహదారులకిరువైపుల అడ్డదిడ్డంగా ఉన్న తోపుడుబండ్లను తమ పోలిసు బృందంతో తొలగించారు. అనంతరం దుకాణాదారులు తమ షాపుల ముందర రోడ్డుకు అడ్డంగా ఉన్న వస్తువులను తొలగిస్తూ మరొకసారి ఇలా ఇష్టం వచ్చినట్లు రోడ్డుకి అడ్డంగా వస్తువులను పెడితే మీ పైన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని షాప్ యజమానులను, తోపుడుబండ్ల వ్యాపారులను హెచ్చరించారు. డిఎస్పి, సిఐ నార్పల లోని మెయిన్ రోడ్డు, అనంతపురం రోడ్డు, సంత మార్కెట్, పాత బస్టాండ్ తదితర ఏరియాలలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రతి తోపుడు బండిని, పూల అంగల్లను, కాయగూరల షాపులను స్వీయ్య పర్యవేక్షణ చేసి తమ పోలిసు బృందంతో తొలగించడం గమనార్హం. ఇంకా నుంచి సంత మార్కెట్ ను రోడ్డు మీద కాకుండా పంచాయతీ వారు నిర్మించిన రూముల్లో పెట్టుకోవాలని కాయగూరల షాపుల వారికి డిఎస్పి సూచించారు. అనంతరం సంతమార్కెట్ గురించి, తోపుడు బండ్ల గురించి, ఆటోల గురించి పంచాయతీ కార్యదర్శితోను, ఈ ఓ ఆ ర్డీ శైలజ రాణి తో డిఎస్పి చర్చించారు. పాత బస్టాండ్ లో ఆర్టీసి బస్సులు తిరగడానికి వీలులేకుండా అడ్డంగా ఉన్న ఆటోలను తొలగించి, ఆటో డ్రైవర్స్ తో డిఎస్పి బస్టాండ్ లో ఆటోలు పెట్టరాదని మీ అందరికి పంచాయతీ వారు కేటాయించిన స్థలంలోనే ఆటోలు నిలుపుకోవాలని, అనంతపురం, బత్తలపల్లి వెళ్ళే ఆటోలు మాత్రమే బస్టాండ్ లో సీరియల్ నెంబర్ ప్రకారంగా ఉండాలని సూచిస్తూనే, అలాకాకుండా బస్టాండ్ లో యధాప్రకారమే ఆటోలు నిలిపితే అపరాధ రుసుముతోపాటు, మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్స్ అందరిని హెచ్చరించారు. డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ కౌలుట్లయ్య ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా సహకరించాలని తోపుడు బండ్ల వ్యాపారులను, దుకాణాదారులను కోరారు. ఈ కార్యక్రమంలో నార్పల ఎస్సై సాగర్, శింగనమల ఎస్సై విజయకుమార్, గార్లదిన్నె ఎస్సై గౌస్ మొహమ్మద్, పోలిస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఈ ఓ ఆర్డీ శైలజ రాణి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ “మేము సైతం” ద్వారా సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : పొదిలి: సమాజ సేవకు అంకితమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “మేము సైతం” కార్యక్రమంలో భాగంగా మరో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు భోజనం అందించే పవిత్రమైన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్న షేక్ జానీ బేగం గారు, తన భర్త షేక్ నాయబ్ రసూల్ గారి జ్ఞాపకార్థం, బెస్త పాలెం రెండవ లైన్ ప్రాంతంలో నలుగురు నిరుపేదలకు మంచి భోజనం ఏర్పాటు చేశారు.అంతేకాక, ఈ భోజనాన్ని పొదిలిలోని శ్రీపతి నగర్ ప్రాంతంలో తినడానికి తిప్పబడే నిరుపేదలకు, అలాగే నవ్యాంధ్ర దివ్యాంగుల సేవ సమితి వృద్ధాశ్రమంలో కూడా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని చూసి అక్కడి నిరుపేదలు, వృద్ధులు ఆనందంతో దాతలకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ నిరుపేదల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసింది. “మేము సైతం” వంటి కార్యక్రమాల ద్వారా మరింత మందికి సేవ చేయాలని సంస్థ ఆశయంగా పెట్టుకుంది.

## అసభ్యకరమైన అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలి




హసన్ పర్తి మండలం(:జనం రిపోర్టర్):అందాల పోటీలు స్త్రీ శరీర ప్రదర్శన తప్ప మరేమీ కాదుతెలంగాణ సమాజంలో అసభ్యతకు చోటు లేదుమహిళల సాధికారతను ప్రోత్సహించండి భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ భారతదేశ నైతిక విలువలు మరియు సాంస్కృతిక నైతికతను దిగజార్చే అసభ్యకరమైన అందాల పోటీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలనీ భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేసారు. హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలను నిర్వహించడాన్ని వ్యతరేకిస్తు, మహిళలను హానికరమైన వస్తురూపీకరణ మరియు సామ్రాజ్యవాద ప్రయోజనాలను ప్రోత్సహించే ఈ పోటీలను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ హైదరాబాద్, హిమాయత్ నగర్ జంక్షన్ వద్ద మంగళవారం భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రదర్శన నిర్వహించింది. అందాల పోటీలను రద్దు చేయాలనీ, మహిళల అభివృద్ధిని ప్రోత్సహించలని, మహిళా సాధికారతకు ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా నేదునూరి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో అసభ్యతకు చోటు లేదని, హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అందాల పోటీని నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించడాన్ని తీవ్రంగా ఖండించారు. అందాల పోటీలు స్త్రీ శరీర ప్రదర్శన తప్ప మరేమీ కాదని, సామ్రాజ్యవాద మార్కెట్ల విస్తరణను ప్రోత్సహించడానికి మరియు వాణిజ్య ఉత్పత్తులను విక్రయించడానికి రూపొందించబడ్డాయని అనే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సృష్టికి పథకాలను ప్రవేశపెట్టడంలో, మహిళల భద్రతను నిర్ధారించడంలో లేదా మహిళలపై హింసాత్మక చర్యలపై తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని, ఇటువంటి అందాల పోటీలను నిర్వహించడం అనేది నిజమైన సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మాత్రమే ఉద్దేశించబడిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పి. ప్రేమపావని మాట్లాడుతూ అసలే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీని నిర్వహించడం ద్వారా తెలంగాణకు అదనపు ఖర్చు తప్ప ఏమి లభిస్తుందని ప్రశ్నించారు. మహిళల హానికరమైన వస్తురూపీకరణ మరియు సామ్రాజ్యవాద ప్రయోజనాలను ప్రోత్సహించే ఈ అందాల పోటీని హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన అవసరం లేదని, వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పడాల నళిని, ఎస్ ఛాయాదేవి లు మాట్లాడుతూ మహిళల విద్య, నైపుణ్యాలు, కెరీర్, సాధికారత మెరుగుపరచడంపై దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలను నిర్వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంప్రదాయ సామాజిక విలువలను నిలబెట్టడం కోసం కృషి చేయాలి తప్ప, అందాల పోటీలకు అనుమతిచ్చి సమాజంలో అసభ్యతకు చోటు ఇవ్వడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో జరగబోయే అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలనీ లేనిపక్షం మే 7 నుండి 31 వరకు జరిగే ఈ అందాల పోటీలను అడుగడునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీద, నాయకురాళ్లు ఎన్. కరుణ కుమారి,జ్యోతి శ్రీమాన్, షహనా అంజూమ్, రొయ్యల గిరిజ, ఏం. లక్ష్మి, కె. అరుణ వి. కమల ఏ. దేవమ్మ, సిహెచ్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము హుండీలు లెక్కింపు పూర్తి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : కాకాని శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు పూర్తి109 రోజులు కానుకల హుండీ ద్వారా ఆదాయం రూ.58,03,497/-అన్నదానము హుండీ ద్వారా రూ.2,89,270/-శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము పెదకాకానిలో మంగళవారము ఉదయం ఆలయ ప్రాంగణములో ఉన్న కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా కాజ గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి పుణ్యాల వెంకటరెడ్డి హాజరైనారని తెలిపారు. మంగళవారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్మైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 109 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.58,03,497/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.2,89,270/-లు, బంగారము 0.054.300 మి.గ్రా, వెండి 0.438.000 గ్రాములు, విదేశి కరెన్సీ ఆస్టేలియా 20 డాలర్లు, యు.యస్.ఎ. 139 డాలర్లు, ఇంగ్లాండు 10 పాండ్లు, నేపాల్ రూ.130, ఇండోనేషియా రూ.5000 ఆదాయము వచ్చినదని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పెదకాకానిశాఖ మేనేజరు సువర్ణరాజు మరియు సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు. ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి

## సీఎం సహాయనిది పేదల చికు వరం... శివప్రసాద్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం టీడీపి కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4,17,753 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ అనారోగ్యానికి గురైన కుటుంబాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు.

## మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని పలుచోట్ల ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రాంతాలలో మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఎండలు అధికంగా ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఉపయోగపడతాయని అలాగే



ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ మన్నీల సుప్రియ పేర్కొన్నారు. నార్పల లోని ఐదు చోట్ల అనగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, గాంధీ సర్కిల్, అంబేద్కర్ నగర్( ఎస్సీ కాలనీ )మరియు నార్పల క్రాసింగ్ దగ్గర చలివేంద్రాలను ప్రారంభించామని పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శైలజ రాణి, జూనియర్ అసిస్టెంట్ పెన్నయ్య, మన్నీల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ మరియు
## ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన ఉన్నతాధికారులు



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : మంగళవారం ఉదయం నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరిడెంట్ బి వెంకటేశ్వర్లు గోఆకస్మికంగా తనిఖి చేసారు ,ఈ తనిఖి లో బాగంగా 4 వ విడత ఛలాన వివరాలను మరియు కార్యాలయ పరిధిలోని రికార్డు లను విధిగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని జి సి ఆర్ కేసులను,ఎన్ డి పి ఎల్ , ఎన్ డి పి ఎస్,మరియు డిపిఎల్ కేసులను మరియు పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశిలించారు.దానితో పాటు రికార్డ్ అన్నిటిని పరిశిలించి పలు సూచనలు చేసారు. గత నెల మద్యం అమ్మకాలు మరియు మద్యం నిల్వలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి గారు నిర్వహిస్తున్న నవోదయం 2.0 గురించి ,బైండ్ ఓవర్ ల గురించి పలు సూచనలు చేసారు.అలాగే నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ%శీ%లో జరిగిన లైసేన్సిల సమావేశం లో అయన మాట్లాడుతూ లైసేన్సిదారులందరు తప్పనిసరిగా %ూ%4 షాపు నియమాలు పాటించాలని అదే విదంగా షాపు బయట కానీ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో వాటర్ పాకెట్స్ కానీ,గ్లాసులు కానీ కనిపించాదనికి విలు లేదని,సమయపాలన పాటించాలని అని ,ఇవ్వన్ని చేయని పక్షములో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి రోజు క్యూఆర్ కోడ్ లను వచ్చిన కస్టమర్ ల చేత స్కాన్ చేయించాలని అలాగే అందరు క్రమబద్దత పాటించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ హెచ్ ఓ అయినటువంటి మార్టురి శ్రీ రామ్ ప్రసాద్ , లైసేన్సిలు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు
### పేదలకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు
### భూ సమస్యల పరిష్కారానికి జిల్లాకో రియల్ ఎస్టేట్ కమిటీ
### జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పా
### రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన తృతీయ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో వ్యవహారమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. పేద ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తలుగా జిల్లా కలెక్టర్లు వ్యవహరించి క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. సామాన్య పేదలకు ఎటువంటి నష్టం కలగకడా, భూ వివాదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చామని చెప్పారు. దీంతో భూ యజమానులకు వారి అప్పీళ్లు త్వరగా పరిష్కారమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని భూములను క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన రాష్ట్ర వ్యాప్తంగ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని తెలిపారు గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగిందన్నారు. రీ సర్వేపైన గ్రామ సభలలో వచ్చిన అర్జీలను 90 శాతం పరిష్కరించామన్నారు. రీ సర్వేలో రోజుకు 20 ఎకరాల్లో మాత్రమే చేస్తున్నట్లు తెలిపారు కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడంతో పాటు దానికి జియో టాకింగ్ వేస్తున్నామని తెలిపారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు పై కూడా నిర్ణయం తీసుకొని సత్వర పరిష్కారం అయ్యేదిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించి అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హెూల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

## ఎన్టిపిసి లో బ్రిటిష్ పరిపాలన నడుస్తుందా...!
## గెట్ మీటింగ్ కు ఆంక్షలా...?
### ఎన్టిపిసి యాజమాన్యం తీరు మార్చుకోవాలి...
### జేఏసీ నాయకులు కౌశిక్ హరి, కడారి సునీల్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 25. ఎన్టిపిసి లో మంగళవారం కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలపై గెట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ గేట్ మీటింగ్ కు ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక్ హరి, బి ఎం ఎస్ నాయకులు టి శ్రీనివాస్.లు హాజరై మాట్లాడుతూ... ఎన్టిపిసి లో కార్మికుల సమస్యలు పరిష్కారం గురించి గెట్ మీటింగ్ లో కార్మికుల అభిప్రాయాలు సేకరించడానికి ఆనవాయితీగా వచ్చే గేట్ మీటింగ్ లో, ఎన్టిపిసి యాజమాన్యం ఆంక్షలు పెట్టడం జేఏసీ కార్మిక నాయకులను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టుకోవడం, ఇది బ్రిటిష్ పరిపాలనను మైమరపిస్తుందని అన్నారు. ఎన్ టి పి సి యాజమాన్యం సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని మర్చిపోయిందని, డిపెండెంట్ ఎంప్లాయ్ కి అలవెన్స్ కటింగ్ చేస్తున్నారని, 60 సంవత్సరాలు రాకుండానే తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, కొత్తగా నిర్మాణం అవుతున్న కంపెనీలో పనులు బ్రోకర్ల ద్వారా అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది కార్మిక విద్రోహ చర్య అని అన్నారు.ఎన్టిపిసి యాజమాన్యం కార్మికుల అంగీకరించి చేసిన అగ్రిమెంట్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జెఏసి అన్ని కార్మిక సంఘాలు విచ్చినం కాకుండా ఐక్యంగా ఎన్టిపిసి యాజమాన్యంతో రావాల్సిన హక్కుల కై సంఘటిత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ జేఏసీ గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్, కార్మిక నాయకుడు శనిగల శ్రీనివాస్, ఎన్టిపిసి క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డపాక లక్ష్మణ్, ఎం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో
## సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 25.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఏ.శంకర్ ఆధ్వర్యంలో... అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.గోవ్. ఇన్, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్



మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా ఎచ్ టి టి పి:// సైబర్ క్రైమ్.గోవ్.ఇన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి, నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే భవన
## నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పెంచుకుందాం
## కె.సూర్యంయం.హన్మేష్ పిలుపు



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (టి యు సి ఐ) ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్మించడం ద్వారానే సంక్షేమ పథకాలని పెంచుకోగలుగుతామని, హక్కులు సాధిస్తామని కే.సూర్యం, ఎం.హన్మేష్ ఉద్ఘాటించారు.మూడవ రాష్ట్ర మహాసభ సందర్భంగా మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భవనిర్మాణ కార్మికుల తో భారీ ర్యాలీ రోజ్ గార్డెన్ వరకు జరిగింది.అనంతరం బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు యం.హన్మేష్ అధ్యక్షత వహించారు. యం.హన్మేష్టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికే .సూర్యం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సుమారు 25 కోట్ల మంది భవనిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది కార్డు హెూల్డర్స్ ఉన్నారు. వీరి ద్వారా ప్రభుత్వాలకి కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డుల్లో నిధులు జమైన తిరిగి కార్మిక వర్గం కోసం ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనాయి అని అన్నారు. నిత్యం ప్రభుత్వాలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పండే వరకు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని రాజకీయ నాయకులు ఆచరణలో కష్టపడే భవన నిర్మాణాల కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ బోర్డులో నిజమైన కార్మిక సంఘాలకే ప్రాతినిధ్యం లేకపోవడం బోర్డు వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలైతున్నవి అరవొకరంగా ఉన్న అవి కూడా కార్మిక వర్గానికి అందించడంలో లేబర్ అధికారుల లక్ష్యం నిండుగా ఉన్నదన్నారు. కార్డ్ పొందే విధంగా విధానంలో, సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విషయంలో సరళమైన పద్ధతుల్లో ఆన్లైన్ విధానాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ ఫైల్స్( క్లెయిమ్స్) అన్నిటిని వెంటనే క్లియర్ చేసి డబ్బులు వర్కర్లకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అందమైన భవనాలు నిర్మిస్తున్న భవనిర్మాణ కార్మికుల బతుకులు లో చీకటి నిండిందన్నారు . పూటకి 47 రూపాయలు కూడా ఖర్చు చేయని ప్రజలు దేశంలో 100 కోట్లు ఉంటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందినట్టుగా అని ప్రశ్నించారు. ఆదోని, అంబానీలు గంటకి కోట్లు సంపాదిస్తున్న వాళ్ళ ఆస్తి రోజురోజుకీ కోట్లాదిగా పెరుగుతున్న వైనం ఒకవైపు మరోవైపు పేదలు కార్మికుల బతుకులు రోజురోజుకు క్షీణిస్తున్న పట్టించుకోని పాలకవర్గం మరోవైపు ఉందన్నారు. బీజేపీ నా కాంగ్రెస్ అయినా బిఆర్ఐ సేన పెట్టుబడుదారుల ధనవంతుల కోసం పనిచేసే పాలకవర్గ పార్టీలకు నీతిని అర్థం చేసుకొని కార్మిక వర్గం సమరశీలంగా తమ హక్కుల కోసం చట్టాలు అమలు కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం కృష్ణ బిఓసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబశివుడులి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను ఇతర పథకాలకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మల్లించడం కోసం కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చకుండా పెట్టుబడిదారుల, ధనికుల ప్రయోజనాలే ప్రధానంగా ఉందన్నారు. భవననిర్మాణ కార్మికులు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాల పెంపు కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ. వెంకటేష్ , రాష్ట్ర నాయకులు పి.రుణ్ కుమార్ , దేవదానంకే.రవి, కిరణ్ సి. రాజు,నరసింహ, బిఓసి రాష్ట్ర నాయకులు కోళ్ల. వెంకటన్న, బాలు, కిష్టన్న, చెన్నప్ప, పుల్లన్న, ఎంకన్న ,నల్లన్న రామదాసు, కృష్ణ, దేవరాజు, శంకర్ ప్రసంగించారు..వివిధ ప్రజా సంఘాల నాయకులు గణేష్, చంద్రన్న ,మారుతి, సత్యనారాయణలి, బి. గణేష్ ,విజయ్ మస్లమాని ,జిలాని, కురుమన్న, ప్రేమ రత్నం, అంజన్న, కృష్ణ, దాసు, అంజి కే రాజన్న, కొండారెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత మండలంలోని నాగల్ కద్మూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గ్రామంలోని రైతు వేదికలో ఉద్యానవనం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన నేపథ్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కేజీ మహేందర్రెడ్డి జగదీశ్వర్రెడ్డి కలెక్టర్ ను కలిసి సమస్యలు విన్నవించారు. గ్రామంలో నూతన పాఠశాల భవనం ప్రారంభం చేయాలని అలాగే శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి,వ్యవసాయ భూములను సరిచేయాలని పలు సమస్యల పై కలెక్టర్ కు నాగల్ కద్మూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ నాయకులు,మహ్మద్ కౌసర్ ,నర్సింలు గౌడ్ రాజా రెడ్డి గారు,వెంకటేశ్వర్ రెడ్డి , లక్ష్మారెడ్డి ,రంజిత్ రెడ్డి శివ ,సురేందర్ రెడ్డి ,బుదుర్ రాజా రెడ్డి ,జోగు శంకర్, కె బి వెంకటేష్ ,నాగేష్ ,రాము , చెన్నారెడ్డి,బీరప్ప ,వెంకటి,మల్ రెడ్డి ,బండి బాలరాజు ,నిలవర్ధన్ రెడ్డి ,పెద్ద రంగన్న ,శ్రీనివాసులు శెట్టి ,చిన్న నర్సన్న నాగల్ కద్మూర్ గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా ఆస్తులు 10 కోట్లు... నిరూపిస్తే కోటి రూపాయలు ఇస్తా.... బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు దాసరి విజయ్ సవాల్...




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 25.మంగళవారం జరిగిన ప్రెస్ మీట్ లో దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నా మొత్తం ఆస్తులు భూములు కలిపి 10 కోట్ల రూపాయల వరకు ఉంటాయని బూడిద, ఇసుక దందాలో ప్రమేయం ఉన్నట్లు నిరూపిస్తే గంట లోపు కోటి రూపాయలు బహుమతిగా ఇస్తానని, తన బ్యాంకు పాస్ బుక్కులను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యూ ఐ నాయకులు దాసరి విజయ్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, నాయకులకు, కార్యకర్తలకు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో గాథం విజయ అమాయక ప్రజల నుండి ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త కూడా షాడో ఎమ్మెల్యేనే అని స్పష్టం చేశారు. మీకు నా గురించి తెలియదు. మీరు అనుకునే అంత మంచోన్ని నేను కాదు అని బహిరంగంగా హెచ్చరించారు. త్వరలో మహంకాళి స్వామి రామగుండం నియోజకవర్గంలో ఉన్నత స్థాయి పదవిని అధిరోహిస్తారని తెలిపారు. ఈరోజు ఉన్న పదవి వరకు మహంకాళి స్వామికి క్లీన్ చీట్ ఉందని స్పష్టం చేశారు.

# ఈనెల 31 లోపు పన్ను చెల్లిస్తే 50% రాయితీ.. కమిషనర్.



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘంలో ఇంటి యజమానులు తమ నీటి పన్నులు, ఖాళీ స్థల%శీ% పన్నులు, ఇతర బకాయిలను ఈ నెల 31వ తేదీ లోపు చెల్లిస్తే 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గృహ యజమానులు, వ్యాపారస్తులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పన్ను బకాయిలు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# పొందుగల చైతన్య కు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ పురస్కారం..



పొన్నూరు (జనం రిపోర్టర్) :ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన వారికి అండగా ఉంటూ వారికి సేవ చేస్తున్న వారికి గుర్తించి వారిని ఘనంగా సత్కరిస్తున్న" రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా" " ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం" వారు సంయుక్తంగా అవార్డుల ప్రధానం చేస్తుంది . ఈ ఏడాది గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొందుగల చైతన్య ని అంబేద్కర్ పురస్కార అవార్డ్ కి ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 30 న ఒంగోలు మండలంలోని తూర్పు నాయుడుపాలెం లో ఉదయం 10.00 గంటలకు ఈ అవార్డ్ నీ పొందుగల చైతన్యకు ప్రదానం చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు చైతన్య కి ప్రత్యేక ఆహ్వానం పంపారు.

# అజ్ఞాత దాత: సహాయమే లక్ష్యంగాపొదిలి పరిసర ప్రాంతాల్లో 14వ రోజు భోజన పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్) :సహాయం చేయాలనే తపన మాత్రమే ఉంటే, పేరు, గుర్తింపు అన్నవి గమనించాల్సిన అవసరం లేదు. ఈ మాటను సత్యం చేస్తూ, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక అజ్ఞాత దాత ప్రతిరోజూ నిరుపేదలకు, యాచకులకు భోజనం అందిస్తూ నడుస్తున్నారు. నేటితో ఇది 14వ రోజుకు చేరింది. ఈ ఉదాహరణను చూసిన ప్రతిఒక్కరికీ మానవత్వం పై నమ్మకం మరింత బలపడుతోంది.ఆరోగ్యకరమైన ఆహారయఅన్నదానం మహాదానంభోజనమంటే కేవలం ఆకలి తీర్చుకోవడం మాత్రమే కాదు, అది ఆరోగ్యాన్ని, బలాన్ని, ఉల్లాసాన్ని కూడా అందిస్తుంది. ఈరోజు కూడా పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలకు మరియు యాచకులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ భోజనం అందేలా జాగ్రత్తలు తీసుకుంటూ, ఎవరికీ నోచుకోని పరిస్థితి రాకుండా చూసేలా ఏర్పాట్లు చేశారు.నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంఎవరికి సేవ చేస్తున్నామో, ఎంత చేస్తున్నామో తెలియకపోయినా, సహాయం చేయడమే అసలైన తృప్తి అని నిరూపిస్తున్న ఈ అజ్ఞాత దాత నిజంగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చాలా మంది వ్యక్తిగత గుర్తింపును ముందు పెట్టుకుంటారు, కానీ ఇక్కడ మాత్రం పేరు కన్నా పని గొప్పదని నిరూపించబడుతోంది. ఈ నిస్వార్థ సేవకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పాటు అందిస్తున్న వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయాలి.

# దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన , వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితులు...

## పార్లమెంట్‌లో గళం ఎత్తిన గడ్డం వంశీ...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 25. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితుల గళంగా పార్లమెంట్‌లో గంభీరంగా మాట్లాడారు. "సబ్‌కా వికాస్" అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి...? అని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది...? మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదు..?భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం , ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి. కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం రూ 1,65,000 కోట్లు , ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే , కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారు. మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదు..? బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు, దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు.కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలి ,ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలి. తెలంగాణ దేశ (జి డి పి ) స్థూల జాతీయోత్పత్తి లో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని ఎంపీ కేంద్రాన్ని నిలదీశారు. ప్రధాన డిమాండ్లు:-బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి, శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి. పెద్దపల్లిలో (బి పి ఓ) వ్యాపార ప్రక్రియ, ఔట్సోర్సింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి. చెన్నూరులో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలి. ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలి. ధర్మపురి,రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి. పెద్దపల్లి ,మంచిర్యాల లలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి. తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలి అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరగాలి, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలి అని ఆయన స్పష్టం చేశారు.

# సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యం పై ప్రజావానిలో పిర్యాదు



చొప్పదండ, (జనం రిపోర్టర్) :చొప్పదండి పట్టణం లో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనుల వల్ల వ్యాపారస్తులు,ప్రయాణీకులు,విద్యార్థులు పడుతున్న తీవ్ర ఇబ్బందుల పట్ల బీఆరెస్ నాయకుడు మావురపు మహేష్ కలెక్టరేట్ ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని,రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ నిర్మించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణీకులు ప్రమాదాల భారిన పడుతున్నారని,రోడ్డు పై మట్టి పేరుకుపోవడంతో దుమ్ము ధూళితో వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,పట్టణ రోడ్డు అంతా గుంతల మాయం అయిందని అన్నారు.ఈ సమస్య పట్ల జిల్లా పాలనాధికారితో మాట్లాడి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# చేవెళ్ల పట్టణంలో బస్టాండ్ నుండి రచ్చ బండకు వెళ్ళే దారిలో 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్) : చేవెళ్ల మండల కేంద్రంలో బస్టాండ్ నుండి రచ్చబండ వరకు సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడటం వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ మట్టి రోడ్లో నడవకుండా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఆర్ అండ్ బి రోడ్లు నిర్మించనిలని ఆదేశాల మేరకు ఈరోజు చేవెళ్లే మండల కేంద్రంలో 30 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన ఎమ్మెల్యే మేడిపల్లి



కరీంనగర్,(జనం రిపోర్టర్) :కార్పొరేట్ కళాశాల కాళ్లు విరుస్తాం,కేజీ టు పీజీ విద్యను ప్రారంభిస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్, గత దశాబ్ద కాలంలో విద్యా విధ్వంసానికి పాల్పడ్డాడు. కెసిఆర్ తీర్పుతో విద్యా వ్యవస్థ రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్ళి. ది అన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్-2024 ప్రకారం 2వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న 82% విద్యార్థులకు 2వ తరగతి బుక్స్ చదవడం రావడం లేదు, 8వ తరగతి చదువుతున్న 65% మంచి విద్యార్థులకు బేసిక్ మ్యాథమెటిక్స్ పైన అవగాహన లేదు, బీహార్,జార?ండ్,ఛత్తీస్గడ్ వంటి రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం విద్యావ్యవస్థలో అధమ స్థానంలో ఉంది. నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో 3వ, 5వ, 8వ,10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని రాష్ట్రాల వారిగా నిర్వహించే పరీక్షలో టాప్-5 వరస్ట్ పర్ఫామెన్స్ రాష్ట్రాల్లో తెలంగాణను ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుంది.ప్రభుత్వం ఆధ్వర్యంలో 2017-18 నుండి పర్ఫామెన్స్ ఆఫ్ గ్రేడింగ్ ఇండెక్స్ సూచిక ద్వారా రాష్ట్రాల విద్య వ్యవస్థ పనితీరుకు ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది, ఈ ఇండెక్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రం జాతీయలోనే అధమ స్థానంలో నిలిచింది. 2022 సూచిక ప్రకారం సెకండరీ విద్య తర్వాత డ్రాప్ అవుట్ లలో తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలో ఉంది, జాతీయస్థాయిలో ఈ సగటు 13.2% గా ఉంటే,తెలంగాణ రాష్ట్రంలో 22.2% గా ఉంది. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆనాటి ప్రభుత్వ పెద్దలు నారాయణ,శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారు.కెసిఆర్ హయంలో విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు అధిక నిధులు కేటాయిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యాభివృద్ధికి రూ.23,108 కోట్ల రూపాయలను ప్రభుత్వం కే ప్రతిపాదించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ప్రారంభించాలని సంకల్పించి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. గత ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో 8 వేల పై చిలుకు టీచర్ ఉద్యోగాలనే భర్తీ చేయగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసింది. దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ బదిలీలు, మోషన్లు చేపట్టలేదు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో పాటు ప్రమోషన్లను కల్పించింది. విద్యా వ్యవస్థను పర్యవేక్షణ చేయడానికి గత ప్రభుత్వం హాయంలో డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈఓ లను నియమించలేదు. కేజీ టు పీజీ విద్య నేపంతో ప్రారంభించిన సంక్షేమ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఆనాటి బిఆర్ఎస్ నాయకుల జేబులు నింపడానికి వారి కోళ్ల ఫారాలు, అభ్యభవనాల్లో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టింది ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం. గత దసరా సమయంలో టిఆర్ఎస్ నాయకుల కనుసన్నల్లో ఉన్న భవనాలకు అద్దె చెల్లించలేదని ధర్నాలు చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రీన్ ఛానల్ ద్వారా భవనాలకు మధ్య చెల్లిస్తామని, పాఠశాలలు నడవకుండా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో తిరిగి ప్రారంభించారు.శాస్త్రీయ ప్రమాణాలు పాటించకుండా ప్రారంభించిన ఈ పాఠశాలలతో రాష్ట్రంలో ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు చాలావరకు మూతపడ్డాయి, ఉన్న పాఠశాలల్లో సరైన విద్యార్థులు లేకుండా పోయింది.కెసిఆర్ హయంలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థను తిరిగే గాడిలో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కులం,మతం,ఆర్థిక సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి విధమైన విద్యను అందజేయడానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించడం చారిత్రక నిర్ణయం. విద్య ద్వారానే జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్న అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు డబ్బులు ఉన్న పిల్లలకే ఐఐటీ,నీట్ అనే విధానం పోవాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో నీళ్ల చారు అన్నం తినవలసి వచ్చింది.విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించడానికి డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే సత్యం అన్నారు.

# పొన్నూరులో వరుస చోరీలు జరుగుతున్నాయా... జరిపిస్తున్నారా..







పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఈ ఏడాది మార్చి వరకు సుమారు 20 చోరీలు జరగటంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మార్చి నెలలోనే పది చోరీలు పట్టణ ప్రధాన రహదారి లోనే జరగటం పలు అనుమానాలు ప్రజలకు వ్యక్తమౌతుంది. వరుస చోరీలు జరగటం పొన్నూరు ప్రాంతంలో ఎప్పుడూ లేనివిధంగా జరుగుతున్నాయి. ఈ చోరీలో వెనక రహస్యం ఏమిటి అని సామాన్య ప్రజలతో పాటు వ్యాపార, పోలీసు సిబ్బంది కూడా ఆలోచనలో పడ్డారు. పట్టణ సీఐ రవి కిరణ్ బాధ్యతలు స్వీకరించిన మొదట్లో పట్టణంలో గ్యాంబ్లింగ్ ,క్రికెట్, చోరీలు ఇతర అసాంఘిక కార్యకలాపాలను నూరు శాతం కట్టడి చేశారు. దీంతో పట్టణ%శీ% లో ప్రశాంత వాతావరణం నెలకొని అన్ని వర్గాల ప్రజలు మన్ననలను పొందారు. గత నెల చివరి నుండి పట్టణ ప్రాంతంలో చోరీలు ఎడాఫలంగా రోజు మార్చి రోజు వారానికి ఒకసారి సర్వసాధారణంగా జరుగుతున్నాయి. వీటి వెనుక పోలీసుల వైఫల్యమా?.. చోరుల చాకచక్యమా!.. అని పట్టణ ప్రజలు ఆలోచనలో పడ్డారు. గత నెల నుండి పొన్నూరు పట్టణంలో వైన్ షాపులు, వ్యాపార దుకాణాల, టీ బంకులు, కిల్లి బంకుల లో కూడా చోరీలు పరిపాటిగా మారాయి.చోరీల వెనుక పోలీసు కిందిస్థాయి సిబ్బంది హస్తం ఉన్నట్లు పొన్నూరు పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పట్టణ పరిధిలో" ఐడి పార్టీ"లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి తెలియకుండా ఈ చోరీలు జరుగుతాయా!.. అని చర్చించుకుంటున్నారు. గత నెలలో చోరీలకు పాల్పడిన కర్లపాలెం కి చెందిన పలువురు దొంగల వద్ద సిబ్బంది వెళ్లి ఆమ్యామ్యాలు అందుకుని వారిని ప్రోత్సహిస్తున్నట్లు వినికిడి.. వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాతో వీరికి సంబంధాలు ఉన్నట్లు పోలీసు వర్గాల్లోనే చర్చ జరుగుతుంది..పట్టణ సీఐ అసాంఘిక కార్యకలాపాలను పై ఉక్కు పాదం మోపిన సిబ్బంది "చేతివాటం "ప్రోత్సాహం వలన పోలీసు వ్యవస్థకే మాయన మచ్చగా నిలుస్తుంది. గతంలో బదిలీపై వెళ్లి మళ్లీ తిరిగి వచ్చిన వ్యక్తికి పొన్నూరు ప్రాంతంలోని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారితో సంబంధాలు ఉన్నాయని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రెక్కీ నిర్వహించి ఉన్నతాధికారులు సమాచారం చేరవేయకుండా నెల వారి నజరానాలు పుచ్చుకుంటున్నాడంటూ పుకార్లు రేగుతున్నాయి. ఈ నేపథ్యంలో చోరీలు నిజంగానే జరుగుతున్నాయా.. జరిపిస్తున్నారా ..అనే కోణంలో పట్టణ ప్రజలు సుదీర్ఘంగా ఆలోచనలో పడ్డారు. దశాబ్దాలుగా ఎన్నడూ లేని వరుస చోరీలు ఈ ఏడాదిలోనే జరగటం ఏమిటి అని ప్రజలతో పాటు వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానాన్ని ఉన్నతాధికారులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో అవేర్నెస్ కార్యక్రమం....

రామగుండం(:జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 25. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో లో గోధావర?నిలో గౌట్ డిగ్రీ,పీజీ కళాశాలలో అవేర్నెస్ ప్రోగ్రామ్ నిరహించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. ప్రజలు, విద్యార్థులు రాజీకీయ, పరంగా, దేశం లో జరుగుతున్న మార్పుల పట్ల, ప్రభుత్వాలు నడుపుతున్న విధివిధానాల పట్ల అవగాహన, చైతన్యంగా ఉండాలని, దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రజల శ్రయసుకోసం అని ప్రజల మద్దతు వుండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజ్వల్ ,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సుల్వలక్ష్మినారాయణ, పద్మ, మండల్ కన్వీనర్ మంజుల గుండ్ల, మహిళా కనీవినర్స్ స్వరూప ,కోమల స్వామి తదితరులు పాల్గొన్ని మాట్లాడడం జరిగింది.

## భారీ ఈదురుగాలులు

### అకాల వర్షాలతో నష్టపోయన రైతులు కలిసి పంటలను పరిశీలించిన...



ఎల్లనూరు,,, పుట్లూరు మండలాల్లో,(:జనం రిపోర్టర్):తాడపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దా రెడ్డి ,



సింగనమల మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్సిపినాయకులు డాక్టర్ సాకే శైలజనాథ్ , అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం జనరల్ సెక్రెటరీ వంశీ గోకుల్ రెడ్డి గారు, మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మడ్డిపల్లి, జంగారెడ్డిపేట, ఎలుట్ల నీర్జంపల్లి దంతుపల్లి గ్రామాలు పర్యటించి అక్కడ కూలిన అరటితోటలు మొక్కజొన్న ,బొప్పాయి తోటలను పరిశీలించారు. ఆ రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు...

## శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలో సేవా కార్యక్రమాలు



అనంతపురం, మార్చి 25:(:జనం రిపోర్టర్):శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , అనంతపురం వేదికగా ఈరోజు శ్రీమతి ఆలూరు నారాయణమ్మ, 18వ వర్ధంతిని పురస్కరించుకుని, కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా, కాలేజీ క్యాంపస్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని మానవత్వాన్ని చాటారు. ప్రత్యేకంగా, కళాశాల కార్యదర్శి శ్రీ ఆలూరు సాంబశివ రెడ్డి , స్వయంగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.అంతేకాక,



కళాశాలలో పనిచేస్తున్న మహిళా నాన్-టీచింగ్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీని మాజీ శాసనసభ్యురాలు మరియు కళాశాల చైర్‌పర్సన్ అయిన శ్రీమతి జొన్నలడ్డ పద్మావతి , స్వయంగా నిర్వహించారు.అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులందరికీ భోజనాన్ని అందిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణ శాంతియుతంగా, సేవామయంగా మారింది.శ్రీమతి ఆలూరు నారాయణమ్మ గారు జీవితకాలం పాటు సేవా దృక్పథంతో జీవితాన్ని గడిపారు. సామాజిక సేవకు ప్రాముఖ్యత ఇచ్చిన ఆమె ఆత్మీయ స్మృతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రతి హృదయాన్ని తాకాయి. తల్లిగారి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రతి ఏడాది ఈ రోజు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

## :ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజ్



హసన్ పర్తి మండలం (:జనం రిపోర్టర్):పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మంగళవారం సాయంత్రం హసన్ పర్తి కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈమేరకు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం లకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.నియోజకవర్గ పరిధిలోని హసన్ పర్తి మండలం తో పాటు ఒకటి,రెండు,55,65 66, డివిజన్లకు చెందిన ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు పాల్గొన్న ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాటిస్తారని తెలిపారు.రంజాన్ విశిష్టతనుకొనియాడారు.అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు పవిత్ర మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని తెలిపారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్ల పెల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ విస%శీ% సురేందర్ రెడ్డి, జయగిరి గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులు కసర బోయిన సుభాష్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, పోగుల రాజ్ కుమార్, తో తో పెల రమేష్, పంజాల పరమేశ్వర్ గౌడ్, మడిపల్లి గ్రామ అధ్యక్షులు మాచర్ల మహేందర్, కాందారి కిరణ్, ముస్లిం పెద్దలు, డివిజన్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## SLBCటన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత..!!



స్టేట్ బ్యూరో, (:జనం రిపోర్టర్):నాగర్‌కర్నూల్/మహబూబ్‌నగర్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిలో మరో మృతదేహాన్ని ఇవాళ వెలికితీశారు మృతుడిది ఉత్తర ప్రదేశ్ ఉన్నావ్ జిల్లాకు చెందిన మనోజ్ కుమార్‌గా గుర్తించారు ఇతను జేపీ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి వారి స్వగ్రామానికి తరలించనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు మిగిలిన వారి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.లోకో ట్రాక్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించా. లోకో ట్రైన్ శిథిలాల కింద డెడ్బాడీని గుర్తించిన రెస్క్యూ బృందాలు.. తవ్వకాలు చేపట్టాయి. ఘటన స్థలం నుంచి మృతదేహాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకి తీసుకువచ్చారు. శిథిలాలను గ్యాస్ కట్టర్‌తో తొలగిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పు కూలిపోయి నెల రోజులకు పైగా గడిచినా, ప్రమాదంలో మరణించిన ఎనిమిది మంది కార్మికులలో ఇద్దరిని వెలికితీశారు. ఇక ఆరుగురి మృతదేహాలను వెలికితీయడానికి సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. 8 మంది లోపల చిక్కుకుపోగా, ఇప్పటివరకు రెండు మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు.కాగా, నిన్న(సోమవారం) అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, సహాయక చర్యల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వం సొరంగంలో సహాయక చర్యలు నిలిపివేస్తారన్న అందరి అంచనాలు తారుమారయ్యాయి. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించలేమని సహాయక బృందాలు చేతులెత్తేసిన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయంతో మరికొన్ని రోజులపాటు ఆపరేషన్‌లో పాల్గొననున్నారు. 30 మీటర్ల వద్ద అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక సిబ్బంది ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లనుందని నిపుణులు హెచ్చరించారు.సొరంగం కుప్పకూలిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో సహాయక సిబ్బంది సోమవారం 31వ రోజు సహాయక చర్యలు చేపట్టారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడి భాగాలను ప్లాస్మా కట్టర్‌తో కట్ చేసి బయటకి తెస్తున్నారు. మట్టి, రాళ్ల దిబ్బలు, బురద పూడిక, ఉబికి వస్తున్న నీటిని వాటర్ జెట్ల ద్వారా బయటికి పంపిస్తున్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ నుంచి ప్రమాదం జరిగిన 14 కిలోమీటరు వద్ద గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారింది. ఈ క్రమంలో విద్యుత్, వెంటిలేషన్ పనులను పునరుద్ధరిస్తున్నారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాద జోన్‌గా అధికారులు గుర్తించారు. నేషనల్ జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్‌డీఆర్ఐ నిపుణుల నివేదిక ప్రకారం రెస్క్యూ ఆపరేషన్ కొనసా గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఎక్స్‌ఫర్ట్ కమిటీని కూడా నియమించి వారి సూచనలు, సలహాల మేరకు పనులు కొనసాగించనున్నారు. కేరళ నుంచి వచ్చిన కాడవర్స్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో చేపడుతున్న సహాయక చర్యలకు టీబీఎం భాగాలు అడుగడుగునా అడ్డు వస్తున్నాయి. అదేవిధంగా సొరంగం తవ్వకాలకు మినీ హిటాచీ, కన్వేయర్ బెల్టు, డీవాటరింగ్ పైపులు కూడా అడ్డు పడుతున్నాయి. సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, దక్షిణమధ్య రైల్వే, హైడ్రా, ర్యాట్ హోల్స్ మైనర్స్, ఆర్మీ బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.

## నవోదయ కు ఎంపికైన పెరుమండ్ల ప్రశస్తి అభినందించిన సీఐ ప్రకాష్ గౌడ్



చొప్పదండి,(:జనం రిపోర్టర్):దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా నిలుస్తూ అత్యున్నత ఫలితాలను ఇస్తున్న చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో పెరుమండ్ల ప్రసస్తి ఎంపికయింది. మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పెరుమండ్ల అరుణ పరశురాముల దంపతుల కుమార్తె పెరుమాండ్ల ప్రశస్తి చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొంది నవోదయకు ఎంపికయింది రత్నసాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు,డైరెక్టర్ భక్తు సాగర్ విద్యార్థులకు అత్యున్నత శిక్షణను ఇవ్వడంతో నవోదయ కు ఎంపిక అయింది చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ ఎస్సై మామిడాల సురేందర్ లు ప్రశస్తిని ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో మరిన్ని అత్యున్నత ఫలితాలు సాధించి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని విద్యార్థికి సూచించారు ఈ కార్యక్రమంలో రత్నసాగర్ కోచింగ్ సెంటర్ డైరెకర్ శేఖర్ అక్షయ పాఠశాల కరస్పాండెంట్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ కొత్త టీమ్...?



స్టేట్ బ్యూరో,(:జనం రిపోర్టర్):హైదరాబాద్, మార్చి 25 :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిపోయింది. ఇంకా కొన్ని మంత్రి పదవులకు రాష్ట్రంలో అవకాశం ఉన్నా.. వివిధ కారణాలతో ఇప్పటి వరకు సాధ్యం కాలేదు. కానీ.. ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన దిల్లీకి పయనమయ్యి వెళ్లారు. ఆయన దిల్లీ టూర్ వెనుక కొత్త మంత్రుల ఎంపిక నిర్ణయం ఉందంటున్నారు విశ్వసనీయ వర్గాలు. తెలంగాణ పీసీసీ, ప్రత్యేక పార్టీ బాధ్యుల నుంచి అనేక మార్లు వివరాలు తెప్పించుకున్న పార్టీ కేంద్ర కమిటీ.. ఎట్టకేలకు తెలంగాణలో పెండింగ్ లోని మంత్రుల పదవుల్ని భర్తీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే.. సీఎం దిల్లీ పయనమవ్వగా.. నూతనంగా క్యాబినేట్ లోని ఆరుగురు కొత్తవారికి చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది.భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య అసెంబ్లీ సభ్యుల మొత్తం సంఖ్యలో 15% మించకూడదు. ఈ లెక్కన తెలంగాణ క్యాబినేట్ లో గరిష్టంగా 18 మందికి మంత్రి పదవులు ఇచ్చేందుకు వీలుంటుంది. ముఖ్యమంత్రి పదవితో సహా మరో పద్దెనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయొచ్చు. ప్రస్తుతానికి.. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో 12 మంది మంత్రులే ఉన్నారు. ఇంకా.. 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. 2023 డిసెంబర్ 7న, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఆయనతో పాటు 11 మంది మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఆ సంఖ్యను ఇప్పటి వరకు పెంచలేదు.అనేక దఫాలుగా రాష్ట్ర క్యాబినేట్ విస్తరణపై విస్తృతంగా చర్చలు నిర్వహించారు. అయినా.. ఇప్పటి వరకు ఈ అంశం కొలిక్కి రాలేదు. కులాలు, మహిళలు సహా అనేక పరిమితుల్ని పరిగణలోకి తీసుకుని.. పార్టీలో సమాలోచనలు చేస్తున్నారు. అలా.. పూర్తి స్థాయి సన్నదత పూర్తయ్యాక.. కొత్తగా ఆరుగురికి రేవంత్ టీమ్ లో అవకాశం కల్పించాలని పార్టీ, రాష్ట్ర, కేంద్ర కమిటీలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో.. ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయోననే ఉత్కంఠ నెలకొంది. కాగా.. మంత్రులుగా ప్రమాణ స్వీకరం చేయనున్న వారి పేర్లు విశ్వసనీయ వర్గాల ద్వారా వెల్లడైంది.అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని జాబితాలోని పేర్లను కుదించుకుంటూ వస్తున్నారు. అలా.. చివరికి 6 పోస్టులకు 8 మంది ఆశావాహులు పేర్లు ఖరారైయ్యాయి.మంత్రివర్గ విస్తరణలో ఆశావహుల జాబితాఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా1) గడ్డం వివేక్ వర్సెస్ ప్రేమ్ సాగర్ రావుఉమ్మడి నిజామాబాద్ జిల్లా2) మదన్ మోహన్ రావు వర్సెస్ సుదర్శన్ రెడ్డివరంగల్ జిల్లా3) విజయశాంతిమెదక్ జిల్లా4) మైనంపల్లి రోహిత్ రావుహైదరాబాద్ జిల్లా5) అమీర్ అలీ ఖాన్‌రంగా రెడ్డి జిల్లా6) మల్ రెడ్డి రంగా రెడ్డి వర్సెస్ రామ్మోహన్ రెడ్డిఉమ్మడి మహబూబ్ నగర్7) వాకిట శ్రీహరిఉమ్మడి నల్లగొండ8) కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ కార్యాలయ తనిఖీ

రేపల్లె, (:జనం రిపోర్టర్): రేపల్లె ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరిడెంట్ బి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖి చేసారు ,ఈ తనిఖి లో బాగంగా 4 వ విడత ఛలాన వివరాలను మరియు కార్యాలయ పరిధిలోని రికార్డు లను విధిగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని జి సి ఆర్ కేసులను ఎన్ డి పి ఎల్ ఎన్ డి పి ఎస్, మరియు డిపిఎల్ కేసులను మరియు పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశిలించారు.దానితో పాటు రికార్డ్ అన్నిటిని పరిశిలించి పలు సూచనలు చేసారు. గత నెల మద్యం అమ్మకాలు మరియు మద్యం నిల్వలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న నవోదయం 2.0 గురించి ,బైండ్ ఓవర్ ల గురించి పలు సూచనలు చేసారు.అలాగే రేపల్లె ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ%శీ%లో జరిగిన లైసెన్సిల సమావేశం లో అయన మాట్లాడుతూ లైసెన్సిదారులందరు తప్పనిసరిగా %ూ%4 షాపు నియమాలు పాటించాలని అదే విదంగా షాపు బయట కానీ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో వాటర్ పాకెట్స్ కానీ,గ్లాసులు కానీ కనిపించాదనికి విలు లేదని,సమయపాలన పాటించాలని అని ,ఇవ్వన్ని చేయని పక్షములో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి రోజు ఓ ఆర్ కోడ్ లను వచ్చిన కస్టమర్ ల చేత స్కాన్ చేయించాలని అలాగే అందరు క్రమబద్ధత పాటించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ హెచ్ ఓ అయినటువంటి రెడ్రౌతు దివాకర్ , ఎస్సైరాజశ్రీ,లైసెన్సిలు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# : కేటీఆర్ కాన్ఫిడెన్సా...



స్టేట్ బ్యూరో,(:జనం రిపోర్టర్):హైదరాబాద్, మార్చి 25 : నేను కేసీఆర్ అంత మంచోడ్ని కాదు, మేం అధికారంలోకి వస్తే ఎవర్నీ వదిలిపెట్టం.. ఇలాంటి డైలాగులతో కేటీఆర్ ఎవర్ని మెప్పించాలను కుంటున్నారు..? ఇప్పటికే కొంతమంది నాయకులు చేజారారు, కేడర్ కూడా పార్టీకి దూరమవుతోంది. ఈ దశలో కాంగ్రెస్ పై, సీఎం రేవంత్ రెడ్డిపై పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూ హైలైట్ కావాలనుకుంటున్నారు కేటీఆర్. బీఆర్ఎస్ రజతోత్సవ సభతో అయినా కేడర్ లో కాస్త ఉత్సాహం వస్తుందేమోనని ఆయన ఆశ. కానీ ఆ ఆశ నెరవేరేలా లేదు.తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోగలదా..? ఆ పార్టీ నేతలు మాత్రం పైకి మేకపోతు గాంభీర్యం చూపిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పని అప్పుడే అయిపోయిందని రాబోయేది తమ ప్రభుత్వమేనని చెప్పుకుంటున్నారు. అందులోనూ అధికారానికి దూరంగా ఉండాలంటే కేటీఆర్ లాంటి నాయకులకు అస్సలు కుదరట్లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపే ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టారు కేటీఆర్. సీఎం విఫలమయ్యారని, ఆయనకు పార్టీలో ఎవరి సపోర్ట్ లేదని బురదజల్లాలనుకున్నారు. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డిని ఒంటరిని చేయాలనేది బీఆర్ఎస్ ఎత్తుగడ. అందుకేసం సోషల్ మీడియా ద్వారా పదే పదే తప్పుడు ప్రచారం చేసింది. చివరకు పెయిడ్ జర్నలిస్ట్ లతో చేసిన ఎత్తుగడలు కూడా విఫలమయ్యాయి. తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు కూడా.రెండేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ని ప్రజలు 2023 ఎన్నికల్లో నిర్ద్వందంగా తిరస్కరించారు. అప్పటికీ ఆ పార్టీలో మార్పు రాలేదు. దీంతో ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి పెద్ద షాకిచ్చారు. ఆ ఓటమిని కూడా మసిపూసి మారేడుకాయ చేయాలనుకున్నారు కేటీఆర్. జనంలోకి రాని కేసీఆర్, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న కవిత.. ఇలా బీఆర్ఎస్ ప్రతిష్ట ఎప్పుడో మంటగలిసి పోయింది. భవిష్యత్ నాయకుడిగా చెప్పుకుంటున్న కేటీఆర్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అటు హరీష్ రావు నుంచి ఆపద ఉందని తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు కేటీఆర్. అందుకే ఆయన త్వరలో పాదయాత్ర చేపడతానని ప్రకటించారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు కేసీఆర్ గుర్తొస్తున్నారనేది కేటీఆర్ వ్యాఖ్యానం. కేసీఅర్ ని ఎందుకు ముఖ్యమంత్రి చేసుకోలేకపోయామా అని వారు బాధపడుతున్నారట. ఆ మాటకొస్తే రాష్ట్ర ప్రజలే ఇప్పుడు కేసీఆర్ కి గుర్తొస్తున్నారు. ప్రజలను ఎందుకు దూరం చేసుకున్నామా అని ఆయన బాధపడుతూ ఉండొచ్చు. అధికారం పోయిందని కేటీఆర్ అంతకంటే ఎక్కువ బాధపడుతూ ఉండొచ్చు. అది బాధే కానీ, పశ్చాత్తాపం కాదని ఆయన పలుమార్లు తన మాటలతో రుజువు చేశారు కూడా. ఓటములనుంచి గుణపాఠాలు నేర్చుకుని ప్రజల్లోకి రావాలి కానీ, ప్రజలు కాంగ్రెస్ చేతిలో మోసపోయారంటూ తమని తాము కవర్ చేసుకోవాలని చూడటం కేటీఆర్ అవివేకం. అయినా ప్రజల ముందు గంభీరంగా ఉండాలి. ఓడిపోయినా తమ తప్పేమీ లేదని చెప్పుకోవాలి, కేడర్, లీడర్ చేజారకుండా చూసుకోవాలి. అందుకే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుంటారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గులాబీ జెండా రెపరెపలాడుతుందని సవాళ్లు విసురుతున్నారు.త్వరలో జరగబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం కరీంనగర్ లో నిర్వహించగా ఆ సమావేశంలో కేటీఆర్ మరోసారి సవాళ్లతో కేడర్ ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ లో నిర్వహించే రజతోత్సవ సభతో తిరిగి పుంజుకుంటామని అంటున్నారాయన. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని నానా యాగీ చేస్తున్నారు కేటీఆర్. బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అంటున్నారు కాంగ్రెస్ నేతలు.అసలింతకీ బీఆర్ఎస్ జాతీయ పార్టీనా, రాష్ట్ర పార్టీనా అనే కౌంటర్లు కూడా పడుతున్నాయి. జాతీయ రాజకీయాల్లో వెలిగిపోవాలనే ఆశతో పార్టీ పేరు కూడా మార్చేసి, పక్క రాష్ట్రాల్లో ఆఫీసులు కూడా తెరిచేసి ఆమధ్య హడావిడి చేశారు. తీరా సొంత రాష్ట్రంలో ఘోర పరాభవంతో ఆ మాటే ఎత్తకుండా సైలెంట్ అయ్యారు. పార్టీ పేరు తిరిగి టీఆర్ఎస్ గా మార్చేస్తారనే వార్తలు వినిపించినా ఇక్కడ కూడా కేసీఆర్, కేటీఆర్ కి ఇగో అడ్డు వచ్చింది. పార్టీ పేరు తిరిగి మార్చేస్తే కాంగ్రెస్, బీజేపీనుంచి పడే కౌంటర్లను తట్టుకోలేమని సైలెంట్ అయ్యారు. ఎప్పటికైనా పార్టీ పేరు జాతీయ స్థాయిలో మార్మోగి పోతుందని లేనిపోని బీరాలు పలుకుతున్నారు కేసీఆర్, కేటీఆర్.

## గొర్రెల దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తుల అరెస్ట్ నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన సీఐ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(:జనం రిపోర్టర్):మద్యానికి బానిసై గొర్రెల దొంగతనాలు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆత్మకూర్ సిఐ శివకుమార్ తెలిపారు. సీఐ కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమరచింత మండలం చింత రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కురువ నాగరాజు గ్రామ శివారులోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర గొర్రెలు మేపడానికి తీసుకెళ్లాడు. అనంతరం గొర్రెలను అక్కడే పొలంలోని నిలిపారు. మరుసటి రోజు గొర్రెలను లెక్కపెట్టగా 13 తక్కువగా రావడంతో ఆయన చుట్టుపక్కల గ్రామంలో వెతికారు. అయినప్పటికీ కనిపించకపోవడంతో సోమవారం అమరచింత పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై సురేష్, సిబ్బంది నిందితుల కోసం గాలింపు జరిపారు. నర్వ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన యాపలబావి సురేష్ ను అనుమానంతో విచారించగా మద్యానికి బానిసై డబ్బు కోసం తనతో పాటు కురువ గోవిందు చిన్న మల్లేష్, భీమన్న లను సాయం తీసుకొని గొర్రెలను చేసి దొంగతనం చేసి కొస్గి సంతలో అమ్మి 90000 అందరం పంచుకున్నట్లు తెలిపారని అన్నారు. నిందితుల తోపాటు వారు ఉపయోగించిన టాటా ఎస్ ఏపీ 22 టీవీ1132 స్వాధీనం చేసుకొని నిందితుల వద్ద 90000 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్ తరలించామని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో సిబ్బంది చూపిన చొరవను సిఐ అభినందించారు.

# తెలంగాణ ఎమ్మెల్యేలకు హనీట్రాప్...?



స్టేట్ బ్యూరో,(:జనం రిపోర్టర్):హైదరాబాద్, మార్చి 25 :తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టార్గెట్‌గా కొత్త రకం హనీట్రాప్ నడుస్తోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫోన్ నెంబర్లను కనుక్కొని మరి వీడియో కాల్ చేసి బెదిరిస్తున్నారట. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నేహ శర్మ అనే పేరుతో వీడియో కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పలువురు ఎమ్మెల్యేలు పోలీసులకు ఫిర్యాదు చేయగా మరికొందరు మాత్రం ఎందుకు వచ్చిన తలనొప్పి అంటూ సైలెంట్‌గా ఉంటున్నారు. హాట్ టాపిక్‌గా మారడంతో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నేతల మధ్య ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. అసెంబ్లీ లాబీలో, ఎల్పీ ముందు పలువురు నేతలు ఈ విషయంపై చర్చించుకుంటున్నారు. తనకు కాల్ వచ్చిందని ఒక ఎమ్మెల్యే చెప్పగా, తనకూ కాల్ వచ్చిందని మరో ఎమ్మెల్యే తన అనుభవం చెప్పుకొని గోడు వెళ్ళబోసుకుంటున్నారు.నేహ శర్మ అనే పేరుతో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కాల్స్ వచ్చినా అనుమానంతో ఎత్తలేదని పలువురు ఎమ్మెల్యేలు తమ సహచర ఎమ్మెల్యేలతో చెప్పుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కూడా గతంలో ఇలాగే హనీ ట్రాప్ కాల్ వచ్చింది. కాల్ చేసి 20 సెకండ్లు మాట్లాడి ఆ సమయంలో తాను ఇబ్బందికరంగా ప్రవర్తించి ఆ వీడియోను సదరు ఎమ్మెల్యేకి పంపించి 50 వేల రూపాయలు పంపించాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంపకపోతే పక్క పార్టీ గ్రూపుల్లో వీడియో వేస్తామని బ్లాక్ మెయిల్ చేశారు. దీంతో అలెర్ట్ అయిన ఎమ్మెల్యే వీరేశం జిల్లా ఎస్పీకి కాల్ చేసి విషయం చెప్పారట. పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తిని మధ్యప్రదేశ్ నుంచి తీసుకొచ్చి లోపలేశారట. ఈ ట్రాప్ కాల్స్ పార్టీలకతీతంగా పలువురు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు వస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కాల్ చేసి వీడియో రికార్డు చేసి బీఆర్ఎస్ గ్రూపుల్లో వేస్తామని బెదిరించడం, బీఆర్ఎస్ పార్టీ నేతలకు కాల్ చేసి వీడియోలను రికార్డు చేసి కాంగ్రెస్ గ్రూపుల్లో వేస్తామని బెదిరించడం హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను టార్గెట్ చేస్తూ తరచూ కాల్స్ వస్తుండటంతో నేతలు జాగ్రత్త పడుతున్నారు. ప్రజా ప్రతినిధిగా ఎవరో ఆపదలో ఉండి కాల్ చేస్తున్నారని ఎత్తితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హనీ ట్రాప్ వ్యవహారం ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్ మొదలైంది. చేయని తప్పునకు బలి కావాల్సి వస్తుందేమోనని.. పోనీ తమ తప్పేం లేదని చెప్పినా ఇలాంటి విషయాల్లో నమ్మే పరిస్థితి ఉండదని భావిస్తున్నారట. లేడీ నుంచి కాల్ వస్తే చాలు భయపడిపోతున్నారట. ఎటుపోయి తమ మెడకు చుట్టుకుంటుందోనని.. ఒకవేళ అలా బెదిరించి వీడియోను సర్క్యులెట్ చేస్తే ప్రజల్లో చులకన అయిపోతామని ఆందోళన చెందుతున్నారట. దీనిపై ప్రభుత్వం పూర్తిస్తాయి విచారణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారట. ఇక ఈ ట్రాప్ వ్యవహారానికి పోలీసులు ఎలా ఫుల్ స్టాప్ పెడుతారనేది చూడాలి మరి.

## తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయానికి వాటర్ ఫ్రిడ్జ్ వితరణ



వేలేరుపాడు (:జనం రిపోర్టర్): వేలేరుపాడు తెలుగుదేశం మండల పార్టీ తహసీల్దార్ కార్యాలయానికి మంగళవారం నాడు మండల అధ్యక్షులు అమరవరపు, అశోక్ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో మండల ప్రజలు తరచూ తహసీల్దార్ కార్యాలయానికి అనేక రకాల సమస్యల మీద వస్తూ ఉంటారని వారి దాహం తీర్చడానికి ఈ చిరు సహాయం చేయడం జరిగిందన్నారు, తహసీల్దార్ మాట్లాడుతూ ఇటువంటి సహాయం చేసిన తెలుగు దేశం మండల పార్టీ నాయకులకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమం లో మాజీ జెడ్ పీ టీ సీ సభ్యులు, శాఖామూరి,సంజీవులు. టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు కోటిపల్లి, ముత్యాలరావు.టీడీపీ కార్యదర్శి, కట్టం,టీడీపీ సీనియర్ నాయకులు, నూపా, శ్రీరాములు, కరుటూరి, కృష్ణ, కుక్కునూరి, రామ్ బాబు,కార్యకర్తలు కృష్ణ, అనిల్, నాగరాజు,వెంకన్న వి ఆర్ వో సంగీత రావు, పంచాయతీ గుమస్తా శ్రీను మొదలైన వారు పాల్గొన్నారు

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బంది. సమయపాలన పాటించని నెహ్రూ నగర్ 161 వ సచివాలయ సిబ్బంది.



గుంటూరు(జనం రిపోర్టర్) గుంటూరు తూర్పు నియోజకవర్గం నెహ్రూ నగర్ 161 వ సచివాలయ సిబ్బంది ఆఫీసు పని వేళలను సక్రమంగా పాటించకపోగా వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం పూట10:30 గంటలు దాటినా కూడా ఆఫీసు గేటు తాళాలు కూడా తీయకుండా అర్జీదారులను ఇబ్బంది పెడుతున్నారు.10:30 దాటినా కూడా సచివాలయంలో గేట్లు కూడా తెరవడం లేదు. ఓసి,బీసి లోన్లు పెట్టుకోవడానికి అర్జీదారులు ఇన్కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం సచివాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బంది పడుతున్నారు. అయినా సిబ్బంది రాకపోవడంతో వారు విసుగు చెంది వేసవి కాలంలో ఎండ తీవ్రతకు గురి అయి చెట్లు కిందకు పరిగెడుతున్నారు. లోన్లు పెట్టుకోవడానికి చివరి రోజులు కావడంతో అర్జీదారులు సచివాలయాల చుట్టూ తిరుగుతూ సిబ్బంది అందుబాటులో లేక అర్జీ దారులు నానా అవస్థలు పడుతున్నారు. సచివాలయ సిబ్బంది అర్జీదారుల అవస్థలను పట్టించుకోకపోగా, సమయపాలన పాటించకపోగా, అర్జీదారులను ఇబ్బంది పెడుతున్నారు. అర్జీదారులు ప్రశ్నించడంతో సచివాలయ సిబ్బంది సర్వేలు పేరు చెప్పి తప్పించుకుంటున్నారు. మధ్యాహ్నం పూట సిబ్బంది భోజన విరామం కూడా ఎక్కువగా తీసుకొనడం వలన అర్జీదారులు ఎండ తీవ్రతకు గురి అవుతున్నారు.సాయంత్రం పూట కూడా సచివాలయ సిబ్బంది ఉండవలసిన సమయం కంటే ముందే వెళ్లిపోతున్నారు. లోన్లు పెట్టుకునే అర్జీదారులు అందరూ పని చేసుకునేవారు కావున వారి రోజువారి పనులు మానుకొని సచివాలయాల చుట్టూ తిరగవలసి వస్తుంది అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అర్జీదారులు సచివాలయ సిబ్బందిని మీరు ఎన్ని గంటలకు ఆఫీసుకు వస్తారని ప్రశ్నించడానికి కూడా భయపడుతున్నారు ఎందుకంటే వారిని ప్రశ్నిస్తే వారి పనులు జరగవని వారిని ప్రశ్నించకుండా జనం మీడియా వారికి వివరాలను తెలియపరుస్తున్నారు. కాబట్టి ఉన్నత అధికారులు ఈ విషయాన్ని గమనించి అర్జీదారులు ఇబ్బంది పడకుండా సచివాలయ సిబ్బంది సహకరించాలని అర్జీదారులు వేడుకుంటున్నారు.

## కూలీలతో ఉపాధి పనిలో పాల్గొన్న కలెక్టర్ పార పట్టి కూలీలతో పని చేసిన భద్రాద్రి కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం (:జనం రిపోర్టర్):జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు సమ్మయ్య పొలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో కలిసి పారా, పలుగు పట్టి సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి కుటుంబం 100 రోజులు పనిని పూర్తి చేసుకోవాలని సూచించారు. రోజువారి వేతనం 300 రూపాయలు లభించేలా పనిచేయాలని సూచించారు.

# సినిమా చిత్రం

## పాన్ ఇండియా స్టార్ల మధ్య ఇకపై ప్రళయమే!



ప్రభాస్, రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ పాన్ ఇండియా మార్కెట్లో ఇప్పటికే సంచలనం సృష్టించారు. %-%బాహుబలి%-%తో ప్రభాస్, 'ఆర్ ఆర్ ఆర్' తో తారక్, చరణ్, 'పుష్ప'తో బన్నీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద తమ సత్తా ఏంటన్నది? ప్రూవ్ చేసారు. ప్రస్తుతానికి ఈ నలుగురే టాలీవుడ్ నుంచి పాన్ ఇండియాలో దుమ్ము రేపే హీరోలు. బన్నీ మినహా ముగ్గుర్ని పాన్ ఇండియా స్టార్లు చేసింది రాజమౌళి. బన్నీని మాత్రం సుకుమార్ వాళ్ల సరసన నిలబెట్టాడు. ఎస్ ఎస్ ఎంబీ 29తో సూపర్ స్టార్ మహేష్ కూడా ఆ నలుగురు సరసన చేరబోతున్నాడు. భవిష్యత్ లో మరింత మంది పాన్ ఇండియా స్టార్లగా మారుతారు. అంతవరకూ ఈ నలుగురైదుగురి మధ్య పాన్ ఇండియాలో తీవ్రమైన పోటీ ఉంటుంది? అన్నది అంతే వాస్తవం. ఇప్పటి వరకూ వాళ్లంతా ఒకరి తర్వాత ఒకరు పాన్ ఇండియా స్టార్లు అయ్యారు. కాబట్టి మార్కెట్ పరంగా పోటీ ఎక్కడా తలెత్తలేదు. కానీ ఇకపై సన్నివేశం అలా ఉండదు. ఒకేసారి ఆ నలుగురు పాన్ ఇండియాలో బాక్సాఫీస్ బరిలోకి దిగితే పెద్ద ప్రళయమే తలెత్తుతుంది. ఆ స్టార్ హీరోలతో సినిమాలంటే నిర్మాతలు వందల కోట్లు పెడుతున్నారు. ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా అదే స్థాయిలో జరుగుతోంది. దీంతో బాక్సాఫీస్ వద్ద రాజీ పడే అవకాశం చాలా తక్కువగానే ఉంటుంది. పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని రిలీజ్ చేయాలి కాబట్టి! భవిష్యత్ లో రిలీజ్ తేదీల విషయంలో ఏ హీరో కూడా రాజీ పడే పరిస్థితి ఉండదు. అలా రాజీ పడితే నిర్మాతకు నష్టాలు తప్పవు. హీరోలు కూడా పారితోషికం తీసుకోకుండా లాభాల్లో వాటా రూపంలో అందుకునే ప్రక్రియ మొదలైతే? వాళ్లు కూడా నిర్మాతకు సలహాలు ఇచ్చే పరిస్థితి ఉండదు. ఇప్పటికే డిజిటల్ స్ట్రీమింగ్ విషయంలో హీరోల మధ్య పోటీ మొదలైంది. ఓటీటీలు ఎంత పెద్ద స్టార్ సినిమా అయినా తాము ఇచ్చిన తేదీల్లో స్ట్రీమింగ్ అవుతుంది తప్ప! నిర్మాత...హీరో చెప్పినట్లు అక్కడ నడవదని కరాఖండీగా చెప్పేస్తున్నారు. ఓటీటీ రిలీజ్ లు అన్నవి ఇప్పుడు ఓ ఆర్డర్ ప్రకారం జరుగుతున్నాయి. ఇక్కడ చిన్న సినిమా -పెద్ద సినిమా అనే వ్యత్యాసం లేదు. అలా చేయకపోతే ఓటీటీలు నష్టపోతాయి. ఓటీటీ రిలీజ్ మధ్య పోటీనే ప్రామాణికంగా తీసుకుంటే? భవిష్యత్ లో థియేట్రికల్ రిలీజ్ మధ్య తీవ్రమైన పోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జాట్ ట్రైలర్.. బాలీవుడ్ లో గోపిచంద్ ఆటమ్ బాంబ్!




తెలుగులో 'క్రాక్', 'వీర సింహారెడ్డి' వంటి మాస్ బ్లాస్టర్లను ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేని ఇప్పుడు బాలీవుడ్‌లో తన స్టైల్ చూపించేందుకు రెడీ అయ్యాడు. మాస్ యాక్షన్‌కు మారుపేరు అయిన సన్నీ డియోల్‌తో కలిసి రూపొందిస్తున్న తాజా చిత్రం 'జాట్' ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా ద్వారా గోపీచంద్ బాలీవుడ్ ప్రేక్షకులకు ఓ రఫ్ అండ్ రా మాస్ డ్రామాను అందించబోతున్నాడు.

ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, రణ్‌దీప్ హుడా లుక్‌కి వచ్చిన రెస్పాన్స్‌తో మూవీపై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. లేటెస్ట్ గా విడుదలైన ట్రైలర్ ఈ హైప్‌ను మరింత పెంచేలా ఉంది. ఫుల్ యాక్షన్‌తో నిండిన ఈ వీడియో చూస్తే.. బాలీవుడ్ స్టైలులో కాదు, పక్కా సౌత్ మాస్ టెంప్లేట్‌లో సినిమా తీసినట్టే ఉంది. దీని వల్ల తెలుగు ప్రేక్షకులకు కూడా కనెక్ట్ అవడం ఖాయం.

ట్రైలర్ చూస్తే.. విలన్ కు చెందిన లంకను తగలబెట్టేందుకు వచ్చిన దుర్మార్గుడిని అడ్డుకునే కథ అని అర్థమవుతుంది. మళ్లీ ఒకసారి మాస్ ఆటమ్ బాంబ్ మాస్ యాంగిల్‌ను గుర్తుకు తెస్తూ, సన్నీ డియోల్ స్క్రీన్‌పై రాయల్‌గా కనిపించాడు. నార్త్ మొత్తం నా పంజా తెలుసు.. ఇప్పుడు అందరూ చూస్తారు.. అనే డైలాగ్‌తో ఆయన దూకుడే మరో లెవెల్. అలాగే ఏది దొరికితే దానితో విలాంజ్ ను చితక్కొట్టే యాక్షన్ ఎలిమెంట్స్ ఉన్నట్లు అర్థమవుతుంది.

ఇక విలన్ పాత్రలో రణ్‌దీప్ హుడా లుక్, బాడీ లాంగ్వేజ్ ఇంటెన్స్‌గా ఉంది. ఆయన పాత్ర ట్రైలర్‌కి ఓ భయానక ఫీల్ తీసుకొచ్చింది. సన్నీ డియోల్ - రణ్‌దీప్ హుడా మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లే ఈ సినిమాకు కీలకం కానున్నాయి. వినీత్ కుమార్ సింగ్, రెజీనా కసాండ్రా, సయ్యామి ఖేర్, రమ్యకృష్ణ, స్వరూప ఘోష్ తదితరులు ఇందులో ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

ఇక థమన్ సంగీతం పనితీరు ఓ అదనపు మాస్ టచ్ ఇచ్చింది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా బాగా మేకింగ్‌కి లెవెల్ తీసుకొచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వంటి స్టార్ బ్యానర్లు కలిసి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విజువల్స్ కూడా పెద్ద స్క్రీన్‌కు తగ్గట్టే గ్రాండ్‌గా ఉన్నాయి. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రిలీజ్ కానుంది.

బాలీవుడ్ మార్కెట్‌తో పాటు సౌత్ ఆడియన్స్‌ని కూడా టార్గెట్ చేస్తూ రూపొందుతున్న ఈ చిత్రం.. గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది.


మరి ఇది గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మరో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకులను మెప్పించగలదా అన్నది చూడాలి.

## సికందర్ ట్రైలర్.. సల్మాన్ స్టామినాను తేల్చే రిస్కీ కథ!




ఇటీవల కాలంలో బాలీవుడ్ టాప్ హీరోలంతా ఒకే విధంగా కమర్షియల్ ఫార్ములాతో సినిమాలు చేస్తూ తమ మార్కెట్‌ను ప్రమాదంలో పడేస్తున్నారు. అగ్రహీరో సల్మాన్ ఖాన్ కూడా ఈ లిస్ట్‌లో ఉన్నాడు. రాధే, కిసీ కా భాయ్ కిసీ కి జాన్ వంటి సినిమాలు రెగ్యులర్ కంటెంట్ తో రావడంతో పెద్దగా హిట్ టాక్ అందుకోలేదు. టైగర్ 3 బ్రాండ్ ఫ్రాంచైజ్ వల్ల ఓపెనింగ్స్ బాగానే అందుకున్నా బాక్సాఫీస్ వద్ద ఎక్కువ రోజులు నిలవలేకపోయింది. / దీంతో సల్మాన్ బ్రాండ్ విలువ తగ్గిందన్న కామెంట్లు మొదలయ్యాయి. ఇప్పుడు అదే నేపథ్యంలో సికందర్ ట్రైలర్ రిలీజ్ కావడంతో మళ్లీ చర్చ మొదలైంది. ఈసారి సల్మాన్ ఖాన్ అసలైన పరీక్షకు సిద్ధమవుతున్నాడా అనే సందేహం బలపడుతోంది. ట్రైలర్‌నే చూస్తే ఇది ఓ మాస్ రెగ్యులర్ కమర్షియల్ ఫార్ములాతో వస్తున్నట్లు అర్థమవుతుంది. సౌత్ సినిమాల వాసన స్పష్టంగా కనిపిస్తుంది. సామాజిక భావాలతో నడిచే హీరో, ప్రేమలో పడే కథానాయిక, కుటుంబ విలువలు, విలన్‌కి ఇచ్చే స్ట్రాంగ్ కౌంటర్.. ఇవన్నీ మొన్నటి వరకు చూసిన ప్యాకేజింగ్ లాగానే కనిపిస్తోంది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన బ్రాండ్‌కు గాను యాక్షన్, ఎమోషన్ మిక్స్ చేశాడు. కానీ గతంలో ఆయన చేసిన తుపాకీ, ఘజిని సినిమాల్లో ఉన్న కొత్తదనం మాత్రం ఈ ట్రైలర్‌లో కనిపించలేదు. ఒక విధంగా చెప్పాలంటే, ఇది ఠాగూర్, సర్కార్ కాంబినేషన్‌లోని స్టోరీ షేడ్స్‌కి రీమిక్స్‌లా అనిపిస్తోందనే కామెంట్స్ వస్తున్నాయి. రష్మిక మందన్న, కాజల్ అగర్వాల్ హీరో పరిచయాల్లో కొంత ఫ్రెష్‌నెస్ ఇవ్వడానికి ప్రయత్నించినా, అవి కూడా బాగా లవ్వర్ బాయ్ లాంటి షాడోస్లోకి వెళ్తున్నట్లు అనిపిస్తోంది. సత్యరాజ్ విలన్ గా బాగానే కనిపిస్తున్నా, బలమైన అండ్ న్యూ ఏజ్ విలన్‌గా గుర్తింపు పొందాలంటే అది కథపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ట్రైలర్‌లో చూపించిన యాక్షన్ బ్లాక్స్, డైలాగ్ డెలివరీలే కాకుండా సల్మాన్‌కు కథ మీద ఉన్న నమ్మకాన్ని చూపించేలా ఉండాలి. కానీ అది ట్రైలర్ ద్వారా పూర్తిగా కన్విన్స్ చేయలేకపోయింది. ఇంతవరకు వచ్చిన రెస్పాన్స్ ప్రకారం ట్రైలర్‌కి రియాక్షన్స్ మిక్స్‌డ్‌గానే ఉన్నాయ్. ఫ్యాన్స్ మాత్రం ప్యూర్ మాస్ ఫుల్‌ఫిల్మ్‌గా ఫీల్ అవుతుంటే, జనరల్ ఆడియన్స్ మాత్రం "ఇది మళ్లీ అదే ఫార్ములా" అనే టాక్ లో కనిపిస్తున్నారు. ఈ సందర్భంలో సల్మాన్ ఖాన్ కోసం ప్రేక్షకులు మరింత కంటెంట్ బేస్డ్ కమర్షియల్ సినిమాలు కోరుకుంటున్నారు. ఇక ట్రైలర్ ఆధారంగా చూస్తే సికందర్ సినిమా అతని స్టార్ డమ్‌ను పరీక్షించే రిస్కీ ప్రయోగం అనే చెప్పాలి. మొత్తానికి, సల్మాన్ స్టామినాను మళ్లీ రీసెట్ చేసే ప్రయత్నంగా ఈ సినిమా నిలవాలి. ఈద్ సీజన్‌ని క్యాష్ చేసుకునే అనుకూలత ఉంది. కానీ కంటెంట్ మెప్పించకపోతే, గత సినిమాల తరహాలోనే హైప్ తగ్గిపోతుంది.

## నాలుగు పదుల వయసులో ఈ అందమేంటి శ్రియా





నాలుగు పదుల వయసులో ఈ అందమేంటి శ్రియా తెలుగు, తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లో ఎనలేని అందంతో, నటనతో తనదైన ముద్ర వేసుకున్న శ్రియా సరన్ పేరు చెబితేనే ఓ గ్లామర్ గుర్తొస్తుంది. దాదాపు రెండు తరాల హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకొని ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఈ బ్యూటీ, చాలా కాలంగా తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలోను షేక్ చేస్తోంది. అమ్మడు తన కెరీర్ లో గ్లామర్ పాత్రలకు ఎప్పుడూ వెనుకాడలేదు. ఇప్పుడు మళ్లీ ఓ బోల్డ్ అండ్ క్లాసీ లుక్‌తో సోషల్ మీడియా హీట్ పెంచింది. ఈసారి శ్రియా ధరించిన డ్రెస్సు డిజైనర్ మనీష్ మల్హోత్రా స్పెషల్ కలెక్షన్ లోనిది. బ్లాక్ కలర్ డీప్-వీ బ్లౌజ్‌కు మ్యాచ్‌గా మెరిసే సీక్విన్ సారీ, రిచ్ టోన్ లో ఉండటంతో స్టైలిష్ లుక్ అందించడమే కాదు, ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేసింది. బ్యాక్ క్రాస్ బ్లౌజ్ డిజైన్ ఆమె స్టైల్ కి ఇంకొన్ని మార్కులు వేసింది. క్లాసీ హెయిర్ కర్ల్స్, మినిమల్ మేకప్, చిన్న బిందీతో ట్రెడిషనల్ టచ్ ఉండేలా ఆమె స్టైలింగ్ ప్లాన్ చేశారు.

ఈ ఫోటోషూట్ లో శ్రియా వేసిన ప్రతి పోజ్ ఫుల్ కాన్ఫిడెన్స్ తో కనిపించింది. ఆమె మైనపు విగ్రహంలా కనిపించే లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్ చూసిన నెటిజన్లు తెగ ఫిదా అవుతున్నారు. "ఏజ్ జస్ట్ నంబర్", "ఫైరింగ్ లుక్", "గ్లామర్‌కు నిర్వచనం శ్రియానే" అనే కామెంట్లతో అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసులో ఆ అందమేంటి శ్రియా అంటూ మరికొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఆమె ఫిట్‌నెస్ చూసి ఆమె వయస్సు ఊహించలేం అనే స్థాయిలో నెటిజన్లు స్పందిస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలతో పాటు ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ అక్షయ్ తీసిన క్లిక్‌లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆమె లుక్ కి మేకప్, జ్యువెల్రీ, హెయిర్ స్టైల్ అన్నీ కాంప్లిమెంట్ గా పనిచేశాయి. నెక్స్ట్ ఆమె పలు బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో ఇలాంటి స్టైలిష్ లుక్స్ షేర్ చేస్తూ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలుస్తోంది. శ్రియా సరన్ సారీ లుక్ లో ఇచ్చిన ఈ స్టన్నింగ్ ఫోటోషూట్ మరోసారి రుజువు చేసింది.. ఆమె వయసు పెరుగుతున్నా, ఆమె గ్లామర్ మాత్రం రోజురోజుకీ రెట్టింపు అవుతోందని.



## శ్రీలీల బౌలింగ్‌కు ఎవర్తైనా పడాల్సిందే!



నితిన్ హీరోగా వస్తోన్న తాజా సినిమా రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నితిన్ , వెంకీ కాంబినేషన్ లో గతంలో వచ్చిన భీష్మ సినిమా సూపర్ హిట్ అవడంతో రాబిన్‌హుడ్ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. దానికి తగ్గట్టే ఇప్పటివరకు రాబిన్‌హుడ్ నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ ఆడియన్స్ లో సినిమాపై అంచనాలను పెంచేసింది. / శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోన్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి భారీ బడ్జెట్ తో నిర్మించగా, ఈ మూవీలో ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్, ఎస్ఆర్‌హెచ్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఓ గెస్ట్ రోల్ లో నటించారు. ఆయనకు సినిమాలంటే ఇష్టమన్న సంగతి తెలిసిందే. అందులోనూ తెలుగు సినిమాలంటే కాస్త ఎక్కువ ఇష్టం.ఆ ఇష్టంతోనే వార్నర్ తెలుగు సినిమాలోని ఫేమస్ డైలాగ్స్ కు, సాంగ్స్ కు రీల్స్ చేసి తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు. వార్నర్ ఇంట్రెస్ట్ ను సరిగ్గా పట్టుకున్న వెంకీ కుడుముల ఆయనతో రాబిన్‌హుడ్ లో ఓ క్యామియో చేయించాడు. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించగా ఆ ఈవెంట్ కు డేవిడ్ వార్నర్ చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో యాంకర్, నితిన్ ను ఓ ఇంట్రెస్టింగ్ క్వశ్చన్ చేసింది. రాబిన్‌హుడ్ టీమ్ నుంచి క్రికెట్ టీమ్ ను బిల్డ్ చేయాలంటే ఎవరు దేనికి సూటవుతారో చెప్పమని కోరింది. దానికి నితిన్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. తమ టీమ్ లో బౌలర్ గా శ్రీలీల ఉండాలని, ఎందుకంటే ఆమె నాజూగ్గా, వయ్యారంగా మెలికలు తిరుగుతూ బౌలింగ్ చేస్తే ఎవరైనా అవుట్ అవాల్సిందే నంటూ శ్రీలీలపై ఫన్నీ కామెంట్స్ చేశాడు నితిన్. డైరెక్టర్ వెంకీ కుడుముల అంపైర్ అని, వికెట్ కీపర్ గా నిర్మాత రవి శంకర్ ఉండాలని, ఎవరెలా ఉన్నా బ్యాట్స్ మ్యాన్ మాత్రం తానేనని, వారందరికీ ఓనర్ మాత్రం డేవిడ్ వార్నర్ అంటూ నితిన్ రాబిన్‌హుడ్ క్రికెట్ టీమ్ ను అనౌన్స్ చేశాడు. నితిన్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com